నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 18 డిసెంబర్ 2024 | www.navatelangana.com

సామెల్ మరణం పట్ల సీపీఐ(ఎం) సంతాపం



నవతెలంగాణ-కొండాపూర్

సీపీఐ(ఎం) గంగారం శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తండ్రి సామెల్ అకాల మరణానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున సంతాపం ప్రకటించాం"ప.పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నర్సింలు, మండల కార్యదర్శి కే.రాజయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి,మండల నాయకులు కమిటీ సభ్యులు బాబురావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు వాణి,అర్జున్ గ్రామ పంచాయతీ నాయకులు సంజీవులు,గ్రామ శాఖ సభ్యులు ఎల్లేష్, సాలోమోన్ తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

వాల్ రైటింగ్‌తో మహాసభల విస్తృత ప్రచారం..



నవతెలంగాణ-సంగారెడ్డి

జనవరి 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్టు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికి సీపీఐ(ఎం) ద్వారా మహాసభల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగావాల్ రైటింగ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. సంగారెడ్డి పట్టణంలో విగ్నేష్ ఆర్టిస్ట్ వేసిన వాల్ రైటింగ్ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు.కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, గిరిజనులు, విద్యార్థులు, మహిళలు, యువకుల సమస్యల నినాదాలతో ఆకర్షణీయంగా వాల్‌రైటింగ్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.యాదగిరి, కృష్ణ, పట్టణ నాయకులు బాలరాజ్, శివ, ప్రవీణ్ తదితరులున్నారు.

ఆగన్వాడీ లకు పెండింగ్ వేతనం చెల్లించాలి



సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

అంగన్వాడి ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, అయాలకు మినీ టీచర్స్‌ను మెయిన్ టీచర్‌గా గుర్తించినా నేటికి పెరిగిన వేతనం అమలు కావడం లేదన్నారు. కావున వెంటనే ప్రభుత్వం పెరిగిన వేతనాన్ని అమలు చేయాలని, పెండింగ్ వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. టీచర్స్‌కి, ఆయాలకు డిసెంబర్ 16 దాటినా నేటికి నవంబర్ నెల జీతం రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్కువ వేతనంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అనేక రకాల పనులు చేస్తున్నా సకాలంలో వేతనం ఎందుకు చెల్లించడం లేదన్నారు. ఆరు నెలలు నుంచి బకాయి ఉన్న గ్యాస్ బిల్, అద్దెకిరాయి, కూరగాయల బిల్లులు, ఈవెంట్స్ బిల్లులు చెల్లించాలని కోరారు.

ముంపు గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలి



మంత్రులు కొండ సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డిలకు వినతి

నవతెలంగాణ-గజ్వేల్

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కొండ సురేఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు హామీ ఇచ్చారు. ములుగు మాజీ ఎంపీపీ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పచ్చిమడ్ల నాగరాణి శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల బాబులు మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందించారు. అదే విధంగా ములుగు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం రాజు యాదవ్ బహిలంపూర్ గ్రామ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి తదితర నాయకులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిశారు. మున్సిపల్ పరిధిలో ఉన్న మల్లన్న సాగర్, ములుగు మండలం తునికి బొల్లారంలో ఉన్న కొండపోచమ్మ నిర్వాసితులు సిద్దిపేటలో ఉన్న రంగనాయక సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, ప్రాజెక్టుల పరిధిలో భూములు ఇండ్లు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు మంత్రులు కొండ సురేఖ, ఉత్తంకుమార్ రెడ్డిలు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

తప్పుడు మరణ ధృవీకరణపత్రంతో రైతు బీమా స్వాహా

రైతు బీమా కోసం బతికుండగానే భర్తను చంపేసింది
వెలుగులోకి వస్తున్న రైతు బీమా బాగోతం
ఏఈఓ ఫిర్యాదుతో మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో వెలుగు చూసిన ఘటన



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బీమా పథకం కొంతమంది రాజకీయ నాయకులకు ఆసరాగా మారింది. రెండు రోజులుగా మెదక్ మండలంలోని గుట్టకింద పల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు బతికుండగానే చనిపోయారని దొంగ సర్టిఫికెట్లు సృష్టించిన ఘటన వెలుగులోకి రావడంతో జిల్లా వ్యవసాయ అధికారులు అలర్ట్ అయ్యారు. విచారణ చేపడుతున్న కొద్దీ ఇలాంటి సంఘటనలు బయటపడుతున్నాయి.

భర్త బతికుండగానే భర్త చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ పొంది రైతు బీమా స్వాహా చేసిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. హవేలీ ఘనపూర్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన లెంక మల్లేశం 2021లో మరణించినట్టుగా మరణ ధృవీకరణం పత్రం పొంది రైతు బీమా స్వాహా చేయడంతో మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ స్వాతి పోలీస్ స్టేషన్‌లో భార్య పద్మపై ఫిర్యాదు చేశారు. రైతు చనిపోయినట్లుగా డెత్ సర్టిఫికెట్ సృష్టించారు. వారి పేరిట ఉన్న బీమా సొమ్ము కాజేశారు.ఈ ఘటన హవేలీ ఘనపూర్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి రూ.5 లక్షలను స్వాహా చేసిన భార్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హవేలి ఘనపూర్ పోలీసులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ఇలాంటి నకిలీ ధృవపత్రాల దందా చేశారనే అనుమానాలను పలువురు వ్యక్తపరుస్తున్నారు.


కొండాపూర్ భూమిపై అదనపు కలెక్టర్ విచారణ



నవతెలంగాణ-మనోహరాబాద్

మండలంలోని కొండాపూర్ గ్రామంలోని 144 సర్వేనంబర్‌లోని 11.37 గుంటల ప్రభుత్వ భూమి అక్రమంగా కొందరు ప్రవేటు వ్యక్తులు రియల్ ఎస్టేట్ బ్రోకర్ల పేరున మారిందని దీనిపై విచారణ చేసి ప్రజలకు న్యాయం చేయాలంటూ దరఖాస్తు చేసుకోవడంతో మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ విచారణ చేపట్టారు. మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల 144 సర్వే నంబర్‌లో 11.37 గుంటల భూమి ఉంది. కాగా ఆ భూమి గతంలో ప్రభుత్వ భూమిగా ఉందని కానీ కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు దానిని పట్టాగా మార్చి వారి పేరున అక్రమంగా ఎక్కించుకున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. దాంతో వారు అక్రమంగా ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చుకోవడంపై గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో విచారణ కోసం కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ చైర్మన్‌గా మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు, హవేలిఘనపూర్, శంకరంపేట తహశీల్దార్‌లతో ఒక కమిటీని వేశారు. కాగా మంగళవారం మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డులను అలాగే స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 144 సర్వే నంబర్‌లోని భూమి గతంలో ప్రభుత్వ భూమిగా ఉందని కానీ కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా వారి పేరున చేసుకున్నారని విచారణ చేపట్టి భూమిని కాపాడాలంటూ ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అందులో భాగంగా విచారణ చేసి 114 సర్వే నంబర్‌లోని భూమి ప్రభుత్వ భూమా లేక పట్టా భూమా అనేదానిపై విచారణ చేసి రిపోర్టును కలెక్టర్‌కు నివేదించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లతో పాటు మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఐ దీక్షిత్ తదితరులు ఉన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన హరీష్ రావు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ డివిజన్ పరిధిలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎండి సాదిక్‌కు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు.ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల దశరథ ఆధ్వర్యంలో ఎండి సాధిక్ కు రూ 66,000 లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయుటకు సహకరించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నాం



నవతెలంగాణ-నార్సింగి

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మండల వ్యాప్త గ్రామాలలో వారి ఇండ్లకు వెళ్లి సర్వే నిర్వహించి వివరాలను సేకరిస్తున్నామని ఎంపిడిఓ ఆనంద్ తెలిపారు. పట్టణం నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం 1852 దరఖాస్తులు రాగా, మండల పరిధి గ్రామాల నుంచి 2429 వచ్చాయని, మొత్తం మీద మండలం నుంచి 4281 దరఖాస్తులు అందాయని, మంగళవారం వరకు ఐదు వందలపై చిలుకు దరఖాస్తుల పరిశీలన జరిగిందని వివరించారు. సర్వే వివరాలను సంభందిత అధికారులకు అందజేస్తామని చెప్పారు.

పంచాయతీలకా..! ప్రజా పరిషత్‌లకా..!!



- వేటికి ముందు ఎన్నికల జరపాలనే చర్చ
- పార్టీ గుర్తులుంటే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలే ముందు
- పార్టీ రహితంగా జరిగే సర్పంచ్ ఎన్నికలు వెనుక్కు
- పార్టీ పిరాయింపులు... ప్రజా వ్యతిరేకత దృష్ట్యా సర్కార్ ఆలోచనలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులాగిపోయాయి. మరో పక్క గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు పాలక వర్గాల్లేక పాలనా వ్యవస్థ కుప్పకూలింది. ప్రత్యేక అధికారులున్నా ప్రజల్ని సంతృప్తి పరిచే స్థాయిలో పనులు సాగట్లేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాలు, వార్డుల విభజన, ఎంపీటీసీల సంఖ్య ఖరారు వంటి విషయాలపై వేగంగా కసరత్తు చేసింది. అయితే రాజకీయంగా ప్రయోజనం ఉండేందుకు ఏ ఎన్నికల్ని ముందు జరిపితే బాగుంటుందన్న తర్జన భర్జన చేస్తున్నట్లు తెలుస్తోంది. కొంత కాలంగా ముందు సర్పంచ్ ఎన్నికలు జరిగాకనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతూ వచ్చాయి. అయితే ఈ సారి మండల, జిల్లా పరిషత్‌లకే ముందు ఎన్నికలు జరిపి తర్వాతే సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

గ్రామ పంచాయతీల పాలక వర్గాల ఐదేళ్ల పదవీ కాలం ముగిసి పది నెలలు కావస్తుంది. 2024 ఫిబ్రవరిలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. అదే విధంగా జిలా పరిషత్, మండల పరిషత్ పాలక వర్గాల పదవి కాలం కూడా 2024 జులై 4తో ముగిసింది. దీంతో ఎంపీపీ, జెడ్పీ చైర్మెన్లతో పాటు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు మాజీలవడంతో జిల్లా, మండల పరిషత్‌లకు కూడా ప్రత్యేక అధికార పాలన అమల్లోకి వచ్చింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1615 గ్రామ పంచాయతీలున్నాయి. సుమారు 15 వేల వరకు వార్డులున్నాయి. అదేవిధంగా పాత మండలాల ప్రకారం 61 జెడ్పీటీసీ, 636 ఎంపీటీసీ స్థానాలున్నాయి. ప్రస్తుతం కొత్త మండలాలు ఏర్పడడంతో సిద్దిపేట జిల్లాలో 26 జెడ్పీటీసీలు, సంగారెడ్డి జిల్లాలో 27 జెడ్పీటీసీ, మెదక్ జిల్లాలో 21 జెడ్పీటీసీ స్థానాలుంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 74 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ కొన్ని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేసినందున గ్రామ పంచాయతీల సంఖ్య తగ్గనుంది. అదేవిధంగా ఎంపీటీసీ స్థానాలు కూడ తగ్గుతాయి. కనీసం మండలలో ఐదు ఎంపీటీసీలైనా ఉండేలా చూడాలని మంత్రివర్గం సూచిస్తుంది. ఆ లెక్కన అమీన్‌పూర్ మండలంలో గ్రామాలన్నీ మున్సిపాలిటీల్లో విలీనమైనందున ఆ మండలంలో ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలుండవు.

ముందు ఏ ఎన్నికలొచ్చేను..

రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల రిత్యా స్థానిక సంస్థల ఎన్నికల్ని జరపాలని చూస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో కీలకమైన వాటిని అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తికి కనిపిస్తుందనే వాదన ఉంది. వివిధ సంస్థల సర్వే ప్రకారం కూడా ఫ్రీ బస్ ప్రయాణం తప్ప ఇతర హామీలేవి వంద శాతం అమలు కానందున జనంలో ఫిఫ్టీ ఫిఫ్టీ అన్న మిశ్రమ స్పందన ఉందనేది ఇంటలీజెన్స్ నివేదికలు చెబుతున్నాయి. అందుకే ఇటీవల రూ.2 లక్షల రుణమాఫీ నాల్గో విడత వేశారు. ఈ నెలాఖరులో భూమిలేని పేదలకు రూ.6 వేల సాయం అందిస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కోసం సర్వే జరుపుతున్నారు. మరో పక్క బీసీ రిజర్వేషన్ల అమలు కోసమని సర్వే కూడా చేశారు. ఇన్ని చేసినా స్థానిక సంస్థల ఎన్నికల్లో చేదు ఫలితాలు రాకుండా ఉండేందుకు ఏం చేయాలనే సమాలోచనలు జరుపుతున్నందున ముందు సర్పంచ్ ఎన్నికలా..? లేక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలొస్తాయా..? అనేది తేలట్లేదు. వాస్తవంగా సర్పంచ్ ఎన్నికలే ముందు జరపాల్సి ఉంది. అయితే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీలకతీతంగా గుర్తులపై ఎన్నికలు జరుగుతాయి. పార్టీ సింబల్స్ ఉండవు. పార్టీ అభ్యర్థిగా ఒకరికి ఛాన్స్ ఇస్తే అదే పదవిని ఆశిస్తున్న సొంత పార్టీకి చెందిన వాళ్లే రెబల్‌గా పోటీ చేసే అవకాశముంది. స్థానికంగా కులం, ఆర్థిక బలం, వ్యక్తిగత ఇమేజిని బట్టి సర్పంచ్ ఎన్నికల్లో ఫలితాలుంటాయి. వన్‌సైడ్‌గా అధికార పార్టీ సర్పంచ్ స్థానాలు దక్కించుకోవాలని చూస్తుంది. అలా జరగాలంటే ద్వితీయ నాయకత్వంలో గ్రూపుల లొల్లీలు ప్రబలకుండా ఉండాలి. అందుకే పార్టీ గుర్తులపై ఎన్నికలు జరిగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్ని ముందు జరిపితే ఫలితాలు అనుకూలంగా సాధించవచ్చనే చర్చ అధికార పార్టీ శ్రేణుల్లో వినిపిస్తుంది. హస్తం గుర్తుపై ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ శ్రేణులంతా ఓట్లేసే అవకాశముంటది. రెబల్స్ బెడద తగ్గుతుంది. మండల, జిల్లా పరిషత్‌లను కైవసం చేసుకోవడం ద్వారా వాటి పరిధిలో ఉండే గ్రామ పంచాయతీల్లోనూ అధికార పార్టీకి చెందిన పాలక వర్గాలుంటేనే అభివృద్ధి జరుగుద్దనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతుంది. అప్పుడు కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం లేకపోలేదన్న వాదన ఉంది. ఇప్పటి వరకు గ్రామాల్లో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని ఎదురు చూస్తున్న ఆశావహులు మాత్రమే అడావుడి చేశారు. బీసీ రిజర్వేషన్లు పెరగనున్నందున ఏఏ గ్రామాల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనన్న లెక్కలేశారు. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలొచ్చే అవకాశముందన్న చర్చ నడుస్తుండడంతో ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ పదవులపై ఆశపెట్టుకున్న వాళ్ల హడావుడి ప్రారంభం కానుంది.

విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాకు చెందిన అబ్దుర్ రెహమాన్, అలియా ఫాతిమా అబ్దుల్ నజీర్ ఈనెల 6, 7వ తేదీన భూపాలపల్లిలో జరిగిన 9వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విషయం విధితమే. దాంతో ఆ విద్యార్థులను కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళ వారం అభినందిస్తూ.. ఆ విద్యార్థులకు మరిన్ని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆమె కోరారు. సంగారెడ్డి జిల్లాలో స్విమ్మింగ్‌పూల్స్‌లో నెలకొల్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని విద్యార్థులకు కావా ల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ సంగారెడ్డి జిల్లా చెందిన అబ్దుర్ రెహమాన్, ఆలియా ఫాతిమా జాతీయ స్థాయి ఎంపికైనందుకు వారికి టీఎస్జీవోస్ పక్షాన కృతజ్ఞతలు తెలుస్తున్నానని రానున్న రోజుల్లో విద్యార్థులు మరిన్ని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుంటున్నానన్నారు. విజయవాడలో జరిగే జాతీయస్థాయిలో పాల్గొనేందుకు వారికి కావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఉంటుందన్నారు. పిడి, స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్ సిమ్మర్స్‌ను ప్రతిభావంతులుగా రాణించడానికి చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ కసిమ్ బేగ్, ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ అమూల్య, టీఎస్జీవోస్ అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకటరెడ్డి, పిడి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణ చేయాలి

ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి..
-అసెంబ్లీలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని.. వలసల నివారణకు ప్రాజెక్టు కీలకమని మంగళ వారం జరిగిన అసెంబ్లీలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. బసవేశ్వర ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్రారంభించినా.. ఇప్పటివరకు ఆ ప్రాజెక్ట్‌ను ప్రారంభించలేదన్నారు. నిర్లక్ష్యం చేశారని మండపడ్డారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బసవేశ్వర ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో లేవనెత్తారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం వల్ల వలసల నివారణ జరుగుతుందన్నారు. అంతకుముందు అసెంబ్లీలో పరిశ్రమల, తాగునీటిలాంటి సమ్యలపై మాట్లాడారు.

అసెంబ్లీలో ప్రాజెక్టు గురించి మాట్లాడడం హర్షణీయం



నారాయణఖేడ్ నియోజకవర్గంలో గతంలో ప్రారంభించిన బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించి ప్రారంభించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి లేవనెత్తడాన్ని హర్షిస్తున్నాం. నారాయణఖేడ్ ప్రాంత రైతులకు, వాసులకు ప్రాజెక్టు రావడం వల్ల కడి ప్రాంతం శశ్యామలమవుతుంది. వలసల నివారణకు కొంత న్యాయం జరుగుతుంది. ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి.

-మాణిక్యం, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

గీతంలో సంస్కృతీ క్లబ్ ప్రారంభం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో సంస్కృతీ క్లబ్ (స్పిక్ మెకే హెరిటేజ్ క్లబ్ ఆఫ్ గీతం)ను మంగళవారం సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులను సంఘటిత పరిచి, వారిని సంప్రదాయ కళల వైపు ఆకర్షితులను చేసి, సద్భావంతో మెలిగేలా చేసే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ అండ్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్వహించాయి. భారతదేశం యొక్క విభిన్న సాంస్కృతిక వారసత్వం ప్రోత్సహించడానికి విద్యార్థుల సహకారాన్ని వారు అభ్యర్థించారు.కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. బీకాం రెండో ఏడాది విద్యార్థిని యశస్విని తన అద్భుతమైన కూచిపూడి నృత్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, బీఏ (సైకాలజీ) విద్యార్థిని ఐశ్వర్య అద్భుతమైన భరతనాట్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. డాక్టర మైథిలి సుశీల్ మరాట్, డాక్టర్ వై.లలిత సింధూరితో సహా పలువురు అధ్యాపకులు, స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు తదితరులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని, ఈ క్లబ్ విజయవంతంగా నడవాలని అభిలాషించారు.

గీతంలో మూడు రోజుల నృత్య, సంగీతోత్సవాలు..

గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళల (ఫైన్ అండ్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు మూడ్రోజుల పాటు డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నారు. ఈ వేడుకలలో గీతంలోని కళాకారులతో పాటు అతిథి కళాకారులు కూడా వివిధ రకాల సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించనున్నారు.ప్రారంభ వేడుకలో (బుధవారం) సీహెచ్.శివానీ మంత్రముగ్ధులను చేసే కర్ణాటక గాత్ర ప్రదర్శనతో ప్రారంభిస్తారు. ఆ తరువాత అక్షయ జనార్ధన్ మనోహరమైన భరతనాట్యం ప్రదర్శిస్తారు. డాక్టర్ మైథిలి సుశీల్ మరాట్‌తో మనోహరమైన మోహినియాట్టం ప్రదర్శన, డాక్టర్ వై.లలిత సింధూరితో కూచిపూడి నృత్య ప్రదర్శనతో గురువారం ఉత్సవాలు కొనసాగుతాయి. చివరి రోజైన శుక్రవారం డాక్టర్ అన్వేష



మహంత మంత్రము గ్ధులను చేసే సత్రియా ప్రదర్శన ఈ వేడుకలకే తలమానికంగా నిలువనుంది. సంప్రదాయ కళారూపాల గొప్పతనాన్ని గౌరవించే ఈ అద్భుతమైన పండుగకు తమతో చేరాలని ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నామని లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపకుడు ఆనందు మురళి అన్నారు. ఈ కార్యక్రమం ప్రతిభను ప్రదర్శించడమే కాదు, ఔత్సాహిక సమూహాన్ని ఒకచోట చేర్చి, మన సాంస్కృతిక వారతస్వం యొక్క ఔన్నత్యాన్ని ప్రశంసించే అవకాశం కూడా అని వ్యాఖ్యానించారు.

మరియాంపూర్ దళితులకు పట్టాపాస్ పుస్తకాలివ్వాలి

కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

మరియాంపూర్ దళితులకు పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములకు వెంటనే పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాల్కల్ మండలం మరియంపూర్ గ్రామ దళితులు కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ.. 2023లో మరియాంపూర్ గ్రామ 50 మంది దళిత కుటుంబాలకు సర్వే నంబర్ 51లో 50 ఎకరాల ప్రభుత్వ భూమిని పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. పండ్ల చెట్లను పెంచి వచ్చిన పండ్లు అమ్ముకొని స్వశక్తితో బతకాలని డీడీఎస్ స్వచ్ఛంద సంస్థ దళిత మహిళలను చైతన్యపరిచి వారి అభివృద్ధి కావాలని ఆశించి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కానీ భూమి మీద దళితులకు ఎటువంటి హక్కు కల్పించలేదని.. అధికారులు కనీసం పహానిలో సైతం పేర్లు నమోదు చేయలేదన్నారు. కొంతమంది పెత్తందారులు చెట్లను నరికేసి దళితుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదన్నారు. నిరుపేద దళితులైన వీరికి వెంటనే పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కొన్ని గ్రామాలలో ఇదే పథకాన్ని అమలు చేసి పట్టా పాస్ పుస్తకాలిచ్చారన్నారు. కానీ మరియాంపూర్ దళితులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు. మరియాంపూర్ దళితులకు న్యాయం జరిగే వరకు అండగా కేవపీఎస్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళిత రైతులు చంద్రమ్మ, సత్తెమ్మ, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం







నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్,సంగారెడ్డి,జోగిపేట

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపుతో బీఆర్ఎస్ నాయకులు జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. నారాయణఖేడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రైతులకు బేడీలా.. సిగ్గు సిగ్గు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్‌లో మాజీ ఎమ్మెల్యే భూపాల రెడ్డి, సంగారెడ్డిలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డిలు, ఆయా మండలాల్లో పలు నాయకులు మాట్లాడుతూ.. లగచెర్ల గిరిజన రైతులు రెక్కల కష్టం చేసుకొని బతికిన భూములను ఫార్మాసిటీ పేరుతో తీసుకోవాలని చూస్తే.. వద్దు అని అధికారులను అడ్డుకున్నందుకు రైతులను జైలు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. నెల రోజుల నుంచి లగచర్ల రైతులను విడుదల చేయాలని వివిధ రకాలుగా నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అందువల్లే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌కి వినతి పత్రం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి వస్తుందని.. ఈ కార్యక్రమం చపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నారాయణఖేడ్‌లో మాజీ జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మండల కో ఆప్షన్ నవాబ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ పరశురాం,మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, సంగారెడ్డిలో సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్, కార్యదర్శి నర్సింలు, పార్టీ మండలాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, చక్రపాణి, విఠల్, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు విష్ణు అశ్విన్, జోగిపేటలో మార్కెట్ మాజీ చైర్మెన్ డిబి. నాగభూషణం, నాయకులు చాపల వెంకటేశం, పి. మొగులయ్య, ఖాజా పాషా, గోపాల్, దుర్గేష్, పోచయ్య ప్రశాంత్ కుమార్, ఎండీ.రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు తపస్ మద్దతు



నవతెలంగాణ-సంగారెడ్డి

డిమాండ్లు పరిష్కరించాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద గత 11 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, అడివప్ప, రాష్ట్ర సహకోశాధికారి భాస్కర్ దేశ్, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి నరసింహారెడ్డి, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు తుక్కప్ప, ఝరాసంఘం మండల అధ్యక్షుడు కృష్ణ మంగళవారం పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దత్తాత్రి, అడివప్ప మాట్లాడుతూ.. ప్రస్తుతం ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ధర్నా శిబిరానికి విచ్చేసి ఒక చాయ్ తాగే లోపల వారి సమస్యలను పరిష్కరించవచ్చు అని చెప్పిన మాటను ప్రస్తావించారు. అధికారం లోకి వచ్చి ఏడాదైనా ఈ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ విద్యాలయాల్లో విద్యావ్యవస్థ కుంటుపడుతున్నదని.. కాబట్టి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. రాష్ట్ర సహకోశాధికారి భాస్కర్ దేశ్ మాట్లాడుతూ.. ఇటీవలే జరిగిన మండలి సమావేశంలో ఎమ్మెల్సీ ఏబీఎన్‌రెడ్డి లేవనెత్తిన అంశాలను ప్రస్తావిస్తూ సుమారు 20వేల మందికి సంబంధించిన ఈ అంశాన్ని తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని, సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలన్నారు. వారికి ఆరోగ్య బీమా ఉద్యోగ రక్షణ కల్పించాలని కోరారు. సమస్యలను కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి కూడా తీసుకెళ్లామని.. సమస్యల పరిష్కారానికి తపస్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తూ వారి కార్యక్రమాల నిర్వహణకు తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లాశాఖ తరపున ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినూత్న నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

లగచర్ల రైతులకు సంఘీభావంగా అసెంబ్లీకి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి నల్ల చొక్క, బేడీలు వేసుకొని వెళ్లారు. నల్ల చొక్కలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి మహాపూజలు.



నవతెలంగాణ-శివ్వంపేట

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి మహాపూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో పసుపుతో హరిద్రార్చన నిర్వహించడమే కాకుండా అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి,నానా విధపలాలతో నైవేద్యం సమర్పించారు. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు హాజరైన భక్తులకు దశమహావిద్యలను దర్శించుకుంటే కలిగే మోక్ష పలాలను వివరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అమ్మవారి భక్తులకు ప్రతివారం మాదిరిగానే అమ్మవారి భక్తుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ పులిహోరా ప్రసాదం అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
బుధవారం | 18 డిసెంబర్ 2024 | www.navatelangana.com

హద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండల పరిధిలోని హద్నూర్ పోలీస్‌స్టేషన్‌ను జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో కలిగ తిరిగారు. పెండిం గ్ కేసులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కొత్తగా వచ్చిన పోలీస్ కానిస్టేబుల్‌లు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పచ్చదనం ఉండడం పట్ల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై చల్ల రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఆల్ ఇండియా పెన్షనర్స్ డే

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం కార్యాలయంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ డే ను ఘనంగా జరిపారు. ఉద్యోగస్తులుగా రిటైర్డ్ అయిన తమకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించుకుంటూ వస్తున్నందుకు సంతోషంగా ఉందని పలువురు పెన్షనర్స్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ పుష్ప పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు శంకరం గౌడ్, నాగభూషణం, రాములు, బసవరాజ్, శ్రీనివాస్ రెడ్డి, వీరేశం, ప్రకాష్, మల్లారెడ్డి, సిద్ధిరాములు, సుధాకర్, నాగేశ్వర్, విశ్వనాథరావు, రామచంద్రయ్య, మోహన్ రెడ్డి, పోచయ్య, చక్రపాణి, రత్నం, రంగనాయకమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎర్రరాయి ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎర్రరాయిని అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను మంగళవారం రోజున పట్టుకున్నట్టు స్థానిక ఎస్సై చల్ల రాజశేఖర్ తెలిపారు. ఈ ట్రాక్టర్లను తహసీల్దార్ భూపాల్ వద్దకు తీసుకెళ్లగా.. మైనింగ్ అధికారులకు ఆయన రిపోర్ట్ పంపారన్నారు. ఈ సందర్భంగా వాటిని సీజ్ చేసినట్టు తహశీల్దార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎర్రరాయి తవ్వకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.



నక్షబాట పరిశీలన..

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించిన వ్యవహారంలో నక్షబాట కబ్జాకు గురవుతుందని స్థానికులు హెచ్ఎండిఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హెచ్ఎండిఏ అధికారులు స్వరూప తదితరులు సదరు ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. నక్షబాట కబ్జాకు గురవుతుందని, అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని.. వెంటనే ఆక్రమణలు అరికట్టాలని సదర్ అధికారులకు వివరించినట్టు స్థానికులు తెలిపారు. నాలాపై ప్రహరీ నిర్మాణం తదితర వ్యవహారాలు కొనసాగుతున్నాయంటూ అధికారుల దృష్టికి వారు తీసుకువచ్చారు. గ్రామస్తుల ఫిర్యాదు పై స్పందించిన హెచ్ఎండిఏ అధికారు అక్రమాలకు తావు లేకుండా నక్షబాటను రక్షించేలా నాలాపై నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

పంచాయతీ కార్మికుల అరెస్టు పట్ల ఖండన

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనాలు, పెండింగ్ వేతనాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చలో అసెంబ్లీకి వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను, నాయకులను అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ ఖండించారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయకుండా మల్టీపర్పస్ విధానంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్,ఐపిఎఫ్, ప్రమాద బీమా 10 లక్షలు, కనీస వేతనాలు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

కనకదుర్గ ఫుడ్‌కోర్ట్‌ను సందర్శించిన పులిమామిడి రాజు



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రోడ్డులో నూతనంగా ప్రారంభించిన కనకదుర్గ ఫుడ్‌కోర్ట్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు మంగళవారం సందర్శించారు. మేనేజింగ్ డైరెక్టర్స్ అయిన పెరుమాళ్ళ పవన్, రాకేష్ ఠాగూర్‌లకు శుభాభివందనాలు తెలిపార. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ఈ ఫుడ్ కోర్టులో చక్కటి టిఫిన్స్, గోలి సోడా, కాపీ, చాయ్ వంటి పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ఇంత చక్కటి అవకాశాన్ని సంగారెడ్డి ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కోత్లాపూర్ శ్రీనివాస్, రమేష్ ఠాకూర్, ఆరూర్ అంజన్న, రాములు మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

నవతెలంగాణ-చౌటకూర్



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబందించి పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్ మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లులేని వారు ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామా గౌడ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు కైసర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంతులు శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామ అధ్యక్షులు వర్కల రమేష్, కొల్కూరి పోచయ్య, దమ్మి కిట్టు, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



మునిపల్లి : మండలంలోని అల్లాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సర్వే ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి వివరాలను సేక సేకరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య, నారాయణలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు నాగమణి, నాగయ్య, మన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో అయ్యప్ప స్వాములు ఆభరణాల ఊరేగింపు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అయ్యప్ప స్వామి ఆలయం వరకు స్వాములు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ముందుకు కదిలారు. అనంతరం ఆలయం వద్ద 12వ వార్డు కౌన్సిలర్ కొరబోయిన నాగరాజ్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం చేశారు. సుమారుగా 500 మంది భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పులుగు గోపాల్‌రావు, దేవర్‌శెట్టి సంతోష్, మహేష్ యాదవ్, కిరణ్, కృష్ణ, సుబ్రమణ్యం, అనిల్ గౌడ్, శేఖర్, మాణిక్యం, అయ్యప్ప మల్లేశం, మాజీ కౌన్సిలర్ గాజుల నవీన్, అలయ పూజారి సంతోష్, స్వాములు అనిల్ చారీ, రాజశేఖర్, జగదీశ్వర్, భరత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న కౌన్సిలర్

నవతెలంగాణ-సదాశివపేట



పట్టణ పరిధిలోని 23వ వార్డ్‌లో కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు, స్థలమున్నవారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలను ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి తనవంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ బస్వరాజ్, సాయిలు, హబీబ్, యాదగిరి, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

వికలాంగులకు సమాన హక్కులు కల్పించడానికి కృషి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- వికలాంగత్వం అనేది శరీరానికే.. కానీ మనసుకు కాదు
- టీజీవికెడిసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



వికలాంగులకు మిగిలిన వారితో సమానంగా అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీజీవికెడీసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వికలాంగులు అంగవైకల్యం వల్ల కృంగిపోవద్దన్నారు. 2014లో సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన ఇరాసింఘాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆ బ్యాచ్‌కు చెందిన అజయ్ ఆరోరా 100 శాతం అందత్వంతో పంజాబ్ కేడర్‌లో ఐఏఎస్ సాధించారన్నారు. అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని దివ్యంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు దివ్యాంగులు సదరం క్యాంపులో ఇచ్చిన ధ్రువపత్రాన్ని నమోదు చేయించుకోవాలని అలాంటి వారికి ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టీజీవికెడిసి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లా డుతూ.. వికలాంగత్వం అనేది మనసుకే గాని శరీరానికి కాదన్నారు. వికలాంగులు అంగవైకల్యంతో బాధపడొద్దని, అంగవైకల్యాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో ప్రవేశం పొంది వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి దివ్యంగులు ముందుకెళ్లాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జ్ రమేష్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలోకి వికలాంగులు సులువుగా వచ్చి వెళ్లడానికి వీలుగా ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. వికలాంగులకు ఉచిత న్యాయ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేయవచ్చన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వికలాంగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ చంద్రశేఖర్, మహిళాశిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి, పిడి డిఆర్డిఓ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, వివిధ దివ్యాంగు సంఘా ల ప్రతినిధులు జుబేరా బేగం, ఎం విజయలక్ష్మి, ఇస్మాయిల్, విఠల్, శ్రీనివాస్, రవికుమార్, రాంశెట్టి తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు రాసే విధానం తెలుసుకోవాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం

విద్యార్థులు సమయస్ఫూర్తితో పరీక్షలు రాసే విధానాన్ని తెలుసుకొని ఎక్కువ మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని మండల విద్యాధికారి రాథోడ్ తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో గల కస్తూర్బా పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మంగళవారం మెలకువలు నేర్పించారు. సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తున్న కారణంగా ప్రతిరోజు కస్తూర్బా యుఆర్ఎస్ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు వారికి అందిస్తున్న ఆహారం, భోజనాలు పరిశీలిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించి.. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేశారు.

డ్రైవింగ్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళలు డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు మోటర్ కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా , హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉందని సంగారెడ్డి నుండి గచ్చిబౌలి, హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలకు సుమారు 45 నిమిషాల్లో వెళ్లే అవకాశం ఉందన్నారు. హైదరాబాదు నుంచి సంగారెడ్డికి, సంగారెడ్డి నుండి హైదరాబాద్ ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఐటి ఉద్యోగులు రోజు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. వారిలో అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులున్నారని, వారు ఎక్కువగా క్యాబ్‌లో ప్రయాణిస్తుంటారని అలాంటి వారికోసం మహిళా క్యాబ్ డ్రైవర్లు ఉంటే భద్రతతో కూడిన ప్రయాణం కొనసాగిస్తామన్న ధీమాతో ఉంటారన్నారు. అలాంటి ఏర్పాట్లు చేయడం కోసం మహిళలకు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలని కలెక్టర్ సూచిం చారు. ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా జిల్లాలో మహిళలకు కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడింగ్, లాంటి ఎన్నో రకాల శిక్షణలు ఇస్తున్నప్పటికీ మొట్టమొదటిసారిగా కార్ డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించాలని సూచించగానే వెంటనే డ్రైవర్లను ఏర్పాటు చేసి శిక్షణ కార్యక్రమ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు డీఆర్‌డీఏ ద్వారా చేపట్టాలని పీడీని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు శిక్షణలో నైపుణ్యం సాధించి తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. తద్వారా తమ కుటుంబాలు మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం డిఆర్డిఓ జ్యోతి, ఎస్బిఐ గ్రామీణ ఉపాధి శిక్షణసంస్థ డైరెక్టర్ మంగా రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి



అంతర్ జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం కార్యాలయాన్ని ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారులు అందరూ కలిసి సంఘంగా ఏర్పడటం సంతోషంగా ఉందన్నారు. రిటైర్డ్ అయినా కూడా వారందరూ పోలీసు ఫ్యామిలేనని, వారి సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని గుర్తు చేస్తూ.. రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని విశ్రాంత ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తరుచూ యోగా వ్యాయామంతో పాటు కార్యాలయంలో ఇండోర్ గేమ్స్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా, లేదా ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చికిత్స అవసరమైన ఎల్లవేళలా సంప్రదించవచ్చు అన్నారు. జిల్లా పోలీసు శాఖ తమ కుటుంబ సభ్యులకు ఎళ్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, రిటైర్డ్ పోలీసు ఎంప్లాయ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లయ్య, రిటైర్డ్ డియస్పి కిష్టయ్య, విఠల్, మహేష్, ట్రెసరర్ శ్రీనివాస్ రావు, అఫ్జల్, వినోద్, విజయ్ ప్రకాష్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్గే మల్లేశం, నగేష్‌లు తమ పదవుల నుంచి తప్పుకోవాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న ఎగ్గె మల్లేశం, జిల్లా అధ్యక్షులుగా ఉన్న బూరుగడ్డ నగేష్ వెంటనే తమ పదవుల నుంచి తప్పుకోవాలని రామచంద్రాపురం కురుమ సంఘం నాయకులు కరికె సత్యనారాయణ, తొంట అంజయ్య డిమాండ్ చేశారు. రామచంద్రాపురం పట్టణంలోని కురుమ సంఘం నాయకులు తమ సంఘ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడుతూ.. కురుమ సంఘం అధ్యక్షు లమని చెప్పుకుంటూ రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ రాజకీయ లబ్ధి పొంది వందల కోట్ల రూపాయలు సంపాదించుకుంటూ కురుమ సంఘానికి మాత్రం సేవ చేయడం లేదన్నారు. మెజార్టీ కురుమ సభ్యుల ఆమోదం లేకుండా ఎన్నో ఏళ్లుగా తామే అధ్యక్షులమని చెప్పుకుంటూ తమ కులస్తులకు మంచి చేసింది ఏమీ లేదని విమర్శించారు. 1982లో రామచంద్రాపురంలో సుమారు 62 కుటుంబాలతో తాము కురుమ సంఘాన్ని మరియు భవనాన్ని నిర్మించామ న్నారు. అనంతరం రెండుసార్లు కురుమ సంఘం పేరు చెప్పుకొని లబ్ధి పొంది కార్పొరేటర్ అయిన నగేష్ భార్య మాత్రం సంఘాన్ని కాని భవనాన్ని కాని అభివృద్ధి చేయలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 5 ఎకరాల భూమిలో మొన్న భవనాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి నప్పటికీ తమకు ఏ సమాచారం, విషయాలు చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కొంతమంది కురుమలను వెంటబెట్టుకొని తామే సంఘ పెద్దలమని చెప్పుకోవడం తగదన్నారు. రాబోయే రోజుల్లో గ్రామ, మండల స్థాయి, జిల్లాల వారీగా కురుమ సంఘ సభ్యులను ఏకం చేసుకొని నూతన అధ్యక్ష మరియు కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు. ప్రస్తుత అధ్యక్షులే కాకుండా రాష్ట్రంలో ఎంతోమంది సంఘం కోసం పోరాడిన వారు ఉన్నారని, వారందరికీ సంఘ పెద్దలుగా పదవులు రావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రవ ంలో కురుమ సంఘం నాయకులు నరసింహ, రాజు, వెంకటేష్, శీను, కృష్ణ కాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవులివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని.. మున్సిపల్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంచార్జి ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్‌కి, మున్సిపల్ కమిషనర్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. మున్సిపల్‌లో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక ఏండ్లుగా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేస్తున్నా.. వారి శ్రమను ప్రభుత్వాలు గుర్తించకపోగా, ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా మునిసిపల్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాల్టీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రెండో పీఆర్‌సీలో కనీస వేతనం రూ.26,000తో పాటు కేటగిరీలవారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వలే మునిసిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు డీఎ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులు నిమిత్తం రూ.30వేలు ఇవ్వాలని తక్షణ సాయంగా ఆ కుటుంబానికి ఆదుకోవాలన్నారు. కార్మికులకు వర్షాకాలంలో రెయిన్ కోట్లు, చలికాలంలో స్వెటర్లు, ఏడాదికి ఒక్కసారి తప్పనిసరిగా సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె, షూలు ఇతర సామాగ్రిని అందించాలని కోరారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న విభాగాల్లో చదువు వృత్తి నైపుణ్యాన్ని గుర్తించి డ్రైవర్లుగా, సానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌గా కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యతనిచ్చి ప్రమోషన్లు కల్పించాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల బీమా చేపించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాల్లో కొన్ని మునిసిపాల్టీలో జమ చేయడం లేదని.. మున్సిపాలిటీ (అధికారులు) బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాలకు, అనారోగ్యాలకి గురైన మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సాయం అందించడం లేదని.. మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన వేయి రూపాయలు కార్మికులందరికీ వర్తింపజేయాలన్నారు. లేనిపక్షంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, రాజు, శీను, యాదగిరి, నర్సింలు, లక్ష్మీనారాయణ, రాజేష్ లక్ష్మీ, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తికాకముందే శిలాఫలకాలా?

- హడావిడిగా ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోం
- మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



అభివృద్ధి పనులు పూర్తికాకముందే హడావిడిగా శిలాఫలకాల ఏర్పాటు చేయడం సమంజసం కాదని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపాల్టీలో మిషన్ భగీరథ పనులు అసంపూర్తిగానే ఉన్నా, హడావిడిగా పాలకవర్గం శిలాఫలకాల ఏర్పాటు చేయడానికి వ్యతిరేకించారన్నారు. మున్సిపాల్టీలోని బి.సి కాలనీ, ఐడిఏ బస్తి, లక్ష్మీనగర్, జ్యోతినగర్ తదితర కాలనీలలో పనులు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. ఉన్నట్టుండి వెంటనే శిలాఫలకాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన సరైన విధానం కాద న్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులను పూర్తి చేశాకే శిలాఫలకాలు ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామన్నారు. అందుకు తమ సంపూర్ణ మద్దతు కూడా ఉంటుందన్నారు. అలాకాకుండా అస్తవ్యస్తంగా పనులను పూర్తి చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు శిలాఫలకాలు ఏర్పాటు చేయాలని చూస్తే ఆందోళన కార్యక్రమాలకు సైతం దిగుతామని హెచ్చరించారు. ప్రజలు కూడా హర్షించరన్నారు. ప్రజా క్షేత్రంలో చేసే మంచి పనులు శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాయనే విషయాన్ని పాలకులు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండ్ల సుజాత మహేంద్ర రెడ్డి, గోపాలమ్మ వెంకటయ్య, కోప్షన్ మెంబర్ మునీర్, కాంగ్రెస్ సీనియర్ నేత,ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు సంపత్ రెడ్డి, రమణయ్య, రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, చంద్రారెడ్డి, చక్రపాణి, పాండు, రమేష్‌రెడ్డి, యువజన నాయకులు బషీర్, లక్ష్మన్, ఇమ్రాన్,ఆటోయూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోటి 20 లక్షలతో తాండారోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని లక్యానాయక్ తాండా నుంచి రేగోడు మండల్ కొండాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరైన కోటి 20 లక్షలతో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏండ్లకు పైబడి ఈ రోడ్డు కేవలం కంకర పరిచి.. బీటీ రోడ్డు నిర్మాణానికి నోచుకోలేదన్నారు. అయితే గిరిజన తాండాలపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి దామోదర కృషితో ట్రైబల్ వెల్ఫేర్ నుంచి నిధులను మంజూరు చేయించి ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణానికి రోడ్ల భవన శాఖ నుండి ఉత్తర్వులను జారీ చేయించారన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయితే 20 కిలోమీటర్ల మేరకు దూర భారం తగ్గుతుందని రోడ్డు నిర్మాణానికి కృషి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, వట్పల్లి మాజీ సర్పంచ్ సంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దన్న, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అడిగితే అరెస్టులా?





నవతెలంగాణ-జోగిపేట, సదాశివపేట, కల్హేర్

ఇచ్చిన హామీలు అడిగితే అరెస్టులు చేస్తారా అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, ల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గరకు వెళ్తుండగా.. పంచాయతీ కార్మికులను ఉదయమే అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం దుర్మార్గమన్నారు. జోగిపేట పోలీస్ స్టేషన్లో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి సాయిలు, సదాశివపేట పోలీస్‌స్టేషన్‌లో ప్రవీణ్‌కుమార్, కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో సీఐటీయూ మండల నాయకులు సాయిల్ మాటాడుతూ.. ధర్నాకు పోలీసుల నుంచి అనుమతి ఉన్నా.. అక్రమంగా ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులను ఉదయమే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడానికి తీవ్రంగా ఖండించారు. పంచాయతీలకు జాతీయ అవార్డులు వస్తున్నాయని.. కానీ ఆ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు మాత్రం కనీస వేతనాలు అందడం లేదన్నారు. గత సమ్మె సందర్భంగా రూ. 9500 వేతనం పెంచినా.. అది కూడా నాలగు, ఐదు, ఆరు నెలలు బకాయిలే ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే రూ.18 వేల వేతనం, మల్టీపర్పస్ రద్దు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా.. ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఇచ్చినా హామీలను అమలు చేయమంటే అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని.. సమస్య పరిష్కరించుకుంటే పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో జోగిపేటలో సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, సదాశివపేటలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు మానేయ, ముస్తాక్, మొగులయ్య, కుమార్, రవి, రాధాకృష్ణ, రవీందర్, నర్సింలు, సురేష్, శివయ్య, రామ గౌడ్, చంద్రయ్య, సంగయ్య, లక్ష్మి, మొగులమ్మ, కల్హేర్‌లో గ్రామపంచాయతీ కార్మికులు సాయిలు, ఎల్లప్ప, పోచయ్య భూమయ్య, బాగయ్య, భర్తయ్య, మార్తమ్మ అంబవ్వ, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి



నవతెలంగాణ- జోగిపేట

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ కృషి చేస్తున్నదని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీ.ప్రేమ్‌కుమార్, ఎం.మనోహర్ ప్రసాద్‌లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా (14) మంది 80 ఏండ్లు పూర్తి చేసుకున్న విశ్రాంత ఉద్యోగులకు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీఎస్ నకరా చేసిన న్యాయ పోరాటం కారణంగా 1982 డిసెంబర్ 17 నుండి అందరికి ఓకే రకమైన పెన్షన్ విధానం అమలు జరిగిందని, నాలుగు దశాబ్దాలు రెండేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పెన్షనర్స్ అందరికి అందుబాటులో ఉంటు వారికి ఎలాంటి సమస్యలు లేకుండా అసోసియేషన్ పని చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రవంలో తహసీల్దార్ విష్ణు సాగర్, ఎస్‌టిఓ పవన్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు శంకరప్ప,రాంరెడ్డి, రాధాకృష్ణ గౌడ్, టి.రాజయ్య, కె సదాశివగౌడ్, వీరేశం, భూమయ్య , పాండురంగం, సత్యనారాయణ, శంకర్ హీరాలల్ మరియు సీనియర్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
బుధవారం | 18 డిసెంబర్ 2024 | www.navatelangana.com

నారుమళ్ళను పరిశీలించిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మద్దూరి సోమలింగారెడ్డి వరి నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో అక్కడక్కడ అగ్గి తెగులు లక్షణాలను గమనించారు. అదేవిధంగా రెండు మూడు రోజుల నుంచి చలి తీవ్రత బాగా ఉండటం వలన వరి నర్సరీలలో ఆకు కొన భాగాలు ఎర్రబారడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున రైతు సోదరులు నర్సరీలో ఉదయాన్నే నీరు తీసివేసి వెచ్చటి బోరు నీటిని వదలాలని సూచించారు. అదేవిధంగా రైతులు అగ్గి తెగులు మచ్చలను గమనించినట్లయితే ట్రై సైక్లోజోల్ అనే మందు0. 6 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా నర్సరీలో చలి తీవ్రత వలన సూక్ష్మధాతు లోపాలు వస్తాయి కావున ఫార్ములా-4 పౌడర్ ను 2.5గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు రైతు సోదరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-కొల్చారం

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో ఎంపీడీవో కృష్ణ వేణితో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు చేపట్టిన సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంకల్పించిందని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, సర్వే నిర్వహించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి విజయానికి నాంది కావాలి

- ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు
- జిల్లా పేరును క్రీడలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు ఓటమిని విజయానికి నాందిగా మలచుకోవాలని, వచ్చిన ప్రతి అవకాశాన్ని ప్రతిభకు పరీక్షగా మార్చుకొని ముందుకు సాగాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌లు అన్నారు. మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌లు క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్ ఉపయోగించుకోవాలని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించామమన్నారు. రాష్ట్రస్థాయి నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ , మండల స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని జిల్లా స్థాయికి చేరుకున్నారన్నారు. కవులు కళాకారులతోపాటు క్రీడాకారులకు కూడా సముచిత స్థానం కల్పించడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతమైన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలకు వాలీబాల్ క్రీడలలో పురుషుల విభాగంలో 25 టీంలు, మహిళల విభాగంలో 14 టీంలు, కబడ్డీ క్రీడలో పురుషుల విభాగంలో 25 టీంలు, మహిళల విభాగంలో 24 టీంలు పోటీల్లో పాల్గొంటున్నారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, డీఎఫ్ఓ జోజి, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, పీడీల సంఘం సెక్రెటరీ శ్రీనివాసరావు, పీడీలు శ్రీధర్ రెడ్డి, మాధవరెడ్డి, రమేష్, రాజేందర్, సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

- అంబేడ్కర్ విగ్రహానికి వినతి
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

అక్రమంగా కేసులు పెట్టి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాల పట్ల బీఆర్ఎస్ నిరసన వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం లాఠీ రాజ్యం లూటీ రాజ్యం... అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులకు బేడీలు సిగ్గు సిగ్గు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లు మాట్లాడుతూ రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన రమేష్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

కేంద్ర పర్యావరణ, వన్య శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్‌ను మంగళవారం ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి చిన్న రమేష్ గౌడ్ ఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో కలిశారు. నర్సాపూర్ అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ఐదు కోట్లు మంజూరు చేయాలని మంత్రికి రమేష్ గౌడ్ వినతి పత్రం అందజేశారు.

మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

వృద్ధురాలిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి పంపించి నర్సాపూర్ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్ మంగళవారం మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ వృద్ధురాలు గత నాలుగు రోజులుగా బి.వి.ఆర్.ఐ.టి సమీపంలో రోడ్డు పక్కన ఆకలితో అలమటిస్తూ, చలికి, వణుకుతూ ఉంది. అయితే ఈ విషయం పోలీసులకు వృదురాలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వృద్ధురాలు కాలుకు గాయం కావడంతో బుచ్చేష్ యాదవ్ తన సొంత డబ్బులు పెట్టి ఆంబులెన్స్‌లో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నాడు.

పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితా ప్రదర్శన

- మండలంలో 312 పోలింగ్ స్టేషన్ ల లిస్టు తయారు..



నవతెలంగాణ-శివ్వంపేట :

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మండల వ్యాప్తంగా 312 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వర్ తెలిపారు. 37 గ్రామపంచాయతీల లో ఒక్కో వార్డుకు సంబంధించి మండలములో మొత్తం 312 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు సంబంధించిన తుది జాబితాను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించడం జరిగిందన్నారు. . ప్రస్తుతం రూపొందించిన ఫైనల్ లిస్టు ప్రకారమే మండలంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం పాపన్నపేట గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పాపన్నపేట

ఆర్యవైశ్య సంఘం పాపన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గజవాడ రాజేశ్వర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పాపన్నపేటలో కమిటీ సమావేశం నిర్వహించారు.ప్రధాన కార్యదర్శిగా రామారపు రవీందర్ గుప్త, కోశాధికారిగా మదిరే వీరేశం ఎన్నికయ్యారు.మహిళా విభాగం అధ్యక్షురాలిగా బెజుగం రజినీ, ప్రధానకార్యదర్శిగా పత్తి మంజుల, కోశాధికారిగా చీనూరి వీణలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ గుప్త మాట్లాడుతూ...ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజగం విఠలేశ్వర్, డాక్టర్ రమేష్, చీనూరి కుమార్, పాల్గొన్నారు.

క్రీడాకారులకు నవీన్ గుప్త సహకారం



నవతెలంగాణ-శివ్వంపేట

ఇటీవలే జరిగిన సీఎం కప్ క్రీడలలో మండల స్థాయి ఖో-ఖో పోటీలో గెలుపొంది, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన శివ్వం పేట మండల ఖో- ఖో జట్టు 15 మందికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త మంగళవారం తన స్వంత ఏకరూప దుస్తులను అందజేశారు. ఈసందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలన్నదే తన ముఖ్య ఉద్దేశ్యమని, మండల వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లవేళలా అందజేస్తానన్నారు. మండల క్రీడాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మండలానికి, జిల్లాకు మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన సూచించారు. అడిగిన వెంటనే కాదనకుండా సహకారం అందించిన నవీన్ గుప్తకు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బొమ్మిరాల పద్మనాభం

నవతెలంగాణ-శివ్వంపేట

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బొమ్మిరాల పద్మనాభం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని హరిహర కళభవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పద్మనాభంకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా పద్మనాభం మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి తనను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మ్యాకల జయరాములుకు, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి కులస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరిస్తానని, వారికి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సంక్షేమ పథకాలను అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

నేడు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కొల్చారం

జిల్లా ఉద్యానవన శాఖ తరపున ఆయిల్ ఫామ్ సాగుపైన ఈ నెల 18న కొల్చారం రైతువేదికలో రైతులకు అవగాహన సదస్సు ఉంటుందని మండల హర్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులందరికీ పంటకు, డ్రిప్స్‌కు సబ్సిడీ సదుపాయం అందిస్తుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సు జిల్లా డిహెచ్ ఎస్ ఓ ప్రతాప్ సింగ్, ఆయిల్ ఫామ్ కంపెనీ టెక్నికల్ సలహాదారు డాక్టర్. వైఎస్ రంగనాయకులు, ప్రాజెక్టు మేనేజర్, కృష్ణ, ఏఓ స్వేతకుమారి, ఏఈఓల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనున్నట్లు తెలిపారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సందేహాలను పరిష్కరించుకొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- అధికారంలోకి కాంగ్రెస్ కార్మికులను మోసం చేసింది.
- సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని



నవతెలంగాణ-నిజాంపేట

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు దగ్గర ధర్నాకు బయలు దేరిన గ్రామ పంచాయితీ కార్మికులను మంగళవారం స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తే వారిని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని అన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ పంచాయితీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గ్రామ పంచాయితీ కార్మికులను పట్టించుకోలేదని. ఆ ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడామ జీపీ కార్మికులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ కార్మికుల కు ప్రభుత్వం ఇచ్చే జీతాలు సరిపోవడం లేదని జీతాలు పెంచి పర్మినెంట్ చేయాలన్నారు. నెల నెల జీతాలు ఇవ్వాల ని, వారి ఇండ్లలో నిత్యవసర సరుకులు కూడా ఉండడం లేదని, వారి కుటుంబాలు ఎట్లా బతుకుతాయన్నారు. కార్మికులు మాట్లాడుతూ చలికి వణుకుతున్నామని స్వెటర్లు, బూట్లు, గ్లౌజులు, సబ్బులు, రైన్ కోటులు, ఇవ్వాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండల్ రెడ్డి, బత్తుల రాములు, రవి, మైసయ్య కిషన్, దేవుని రాజు, యేసు, కుమార్, నరసవ్వ, ఎల్లవ్వ, రాజవ్వ, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా జరగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నవతెలంగాణ-మెదక్

అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలోని దాయర వీధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మంగళవారం ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ చేస్తున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందన్నారు. దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలను ముందస్తుగా అందుబాటులో పెట్టుకొని సర్వే వేగవంతం అయ్యేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటికి స్థలం ఉందా లేదా అనేది పరిశీలించి ఉంటే దానికి సంబంధించిన ధృవపత్రాలు అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు తెల్ల రేషన్ కార్డ్ తదితర పత్రాలను పరిశీలించాలన్నారు. లబ్దిదారుడితో పాటు ఇంటిపై కప్పు స్థలానికి సంబంధించిన చిత్రాలను యాప్‌లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందు బాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులను అరెస్టు చేయడం హేయమైన చర్య..

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

లగచర్ల రైతులపై అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి. అన్నారు. లగచర్ల లో దళిత గిరిజన రైతులకు మాకు ఫార్మాసిటీ వద్దు మా భూములను మేము ఇవ్వమని చెప్పినందుకు రైతులను అరెస్టు చేసి 35 రోజులు జైల్లో పెట్టడం దారుణమన్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ నానా హింసలకు గురి చేయడం తో ముగ్గురు రైతులకు అనారోగ్యానికి గురికాగా మరో రైతు హీర్య నాయక్ కు గుండెపోటు రావడం ఆ రైతుకు బేడీలు వేసి హాస్పిటల్‌కి తీసుకువచ్చి వైద్య పరీక్ష నిర్వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఫార్మాసిటీ వద్దు మా భూములకు మాకు కావాలని అన్న పాపానికి సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం అయిన కొడంగల్ లో ఇలాంటి చర్యలకు పూనుకో వడం హేయమైన చర్య అన్నారు. ముమ్మాటికి రైతుల వ్యతిరేంక ప్రభుత్వం కాంగ్రెస్ అని.. లగ చర్ల విషయంలో అసెం బ్లీలో ప్రస్తావిస్తుండగా స్పీకర్ టైం ఇవ్వక పోవడం దారుణమ న్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని లేనిపక్షంలో ప్రజలే సరైన గుణపాఠం చెప్తార న్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వారి కుటుంబాలకు దృష్టిలో ఉంచుకొని బేషరతుగా వారిపై పెట్టిన కేసులు కొట్టివేసి వారిని విడుదల చేయాలన్నారు. లగ చర్ల రైతులకు న్యాయం చేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అక్రమ అరెస్టులు సరికావు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

నవతెలంగాణ-నర్సాపూర్ : గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఛలో ఇందిరాపార్కుకు వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరా కాలం పూర్తయినా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తు గ్రామాలలో ఏలాంటి సీజనల్ వ్యాధులు సోకకుండా సేవలందిస్తున్న కార్మికుల గోస వినిపించాలని వెళ్తున్న పంచాయతీ కార్మికులను ఉదయన్నే అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురిం చేశారని మండిపడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో సుమారు 8,9 నెలలు వేతనాలు లేకున్నా గ్రామాలలో పస్తులు ఉండి కూడా పనిచేశారని గుర్తుచేశారు. ఉదయం చలి, ఎండ, వర్షం లెక్క చేయకుండా గ్రామాలలో ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న కార్మికుల కష్టాలు తీర్చమంటే అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికులకు కనీస సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, రూ.26 వేల వేతనం, ప్రమాద బీమా, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు ఉద్యమాలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు.



బీమా సొమ్ము గోవిందా...

పోలీసుల విచారణ



నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వం రైతుల కుటుంబాల కోసం రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకునేందుకు పథకాన్ని ప్రవేశపెట్టింది. కొందరు స్వార్థపరులు ఆ పథకాన్ని వదలకుండా రైతులు బతికుండగానే చనిపోయినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్లు సృష్టించారు. మెదక్ జిల్లా మెదక్ మండలం గుట్ట కింద పల్లి గ్రామానికి చెందిన రైతులు చనిపోయినట్లు బాధిత కుటుంబ సభ్యులు 2021-22లో వ్యవసాయ శాఖ నుంచి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. అయితే రైతులు బతికే ఉన్నా చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించారు. నకిలీ డెత్ సర్టిఫికెట్ ఇతర సర్టిఫికెట్లను వ్యవసాయ శాఖకు అందజేశారు. 2021లో చనిపోయిన అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేశారు. వాటిని వ్యవసాయ శాఖ అధికారులకు అందజేశారు. ఐదు లక్షల చొప్పున రైతు బీమా సొమ్మును కాజేశారు. ఈ విషయం బయటకు పొక్కింది. రైతు బీమా సొమ్ము స్వాహా చేసినట్లు పోలీసులకు సమాచారం రావడంతో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళి తెలిపారు.

నేషనల్ ఫెస్టివల్‌లో పాల్గొనే విద్యార్థులకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-పాపన్నపేట : మధ్యప్రదేశ్‌లోని బోపాల్‌లో జరగనున్న నేషనల్ ప్రోగ్రాంకు హాజరవుతున్న పాపన్నపేట విద్యార్థులకు విఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు మంగళవారం పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ చేతుల మీదుగా వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్‌కు అందజేశారు. మధ్యప్రదేశ్ లోని బోపాల్‌లో ఈనెల 21, 22 తేదీలలో నిర్వహిస్తున్న నేషనల్ బాల్రంగ్ ఫెస్టివల్‌లో తెలంగాణ నుంచి పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారు. అక్కడ పాల్గొనే విద్యార్థులకు ఈ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్రిక సంపాదకులు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు అంజనా చారి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షులు పంతులు రాజు, రాష్ట్ర కార్యదర్శి నింగప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధి రాములు, ప్రవీణ్ కుమార్, యాదన్న, పోచయ్య, కృష్ణ కాంత్, ఇందిరా, వెంకటేశం ,అనిల్ , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-మనోహరాబాద్

జిల్లా స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికై మన గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని నాయకులు చీర్ల భాస్కర్‌యాదవ్ క్రీడాకారులకు సూచించారు.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవాలలో భాగంగా చేపట్టిన సీఎంకప్‌లో కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో విజేతలుగా నిలిచిన రెండు జట్లకు డ్రెస్ కోడ్ టీషర్ట్, షార్ట్స్‌లను మంగళవారం భాస్కర్‌యాదవ్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన సూచించారు. సీఎంకప్ క్రీడల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అలాగే రాష్ట్ర స్థాయికి కూడా ఎంపికై మనోహరాబాద్ గ్రామంతో పాటు మండలానికి మంచి పేరును తీసుకురావాలని ఆయన సూచించారు. క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు క్రీడపట్ల ఆసక్తిని పెంచుకోవాలని భాస్కర్‌యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్టిజెన్ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-పాపన్నపేట : డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టిజెన్లు ఈ నెల 18న ఇందిర పార్కు వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని మెదక్ జిల్లా టీవిఏసి జాయింట్ సెక్రటరి చంద్రబానప్ప పిలుపు నిచ్చారు. సమస్యల సాధనే లక్ష్యంగా యూనియన్లకతీతంగా ప్రతి ఆర్టిజెన్ హజరు కావాలని కోరారు. ఆర్టిజెన్ కార్మికుల కన్వర్షన్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పట్టించు కోవడం లేదన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు









నవతెలంగాణ-కౌడిపల్లి

లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామా గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పిలుపుమేరకు మండల పరిధిలోని వెలమకన్నె గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే రైతుల భూములు ఇండస్ట్రీల పేరుమీద బలవం తపు భూసేకరణ వ్యతిరేకంగా మాట్లాడిన రైతులపై కేసులు నమోదు చేసి రైతుల కు బేడీలు వేసి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని ఆవే దన వ్యక్తం చెందారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవి సాగర్, రైతులు పాల్గొన్నారు

నవతెలంగాణ-శివ్వంపేట

రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా భూములు గుంజుకోవాలని చూస్తే కడుపుమంటతో ఎదురు తిరిగిన లగచర్ల రైతులను బేషరతుగా ప్రభుత్వం విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన శివ్వంపేటలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ గౌడ్ మాట్లాడుతూ లగచర్లలో పేద రైతులపై ప్రభుత్వం పెద్ద పెద్ద సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం దారుణమని మండిపడ్డారు. లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకొని, భేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మొలుగు నాగేశ్వరరావు, ఆకుల శ్రీనివాస్, గూడూరు యాదగౌడ్,కల్లూరి వెంకటేష్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనర్సయ్య, బిక్షపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారని ఆ కార్యక్రమాన్ని భగ్నం చేయాలని లక్ష్యంతో కార్మికులను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజా స్వామికమని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను మనోహరాబాద్ పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఎవరు ఆపలేరని వెంటనే ప్రభుత్వం దిగివచ్చి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని ఇతర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఆరు నెలల లోపు గ్రామపంచాయతీ కార్మికులందరికి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని ఆ హామీ ఏమైందన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న సమయం లో అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆసిఫ్ పేర్కొన్నారు. పాల్గొన్నవారు హబీబ్ కరోబార్, అంజయ్య స్వామి, అశోక్, దుర్గయ్య, భాస్కర్, నర్సింలు, ఆగమయ్య, కోనయ్య తదితరులున్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అసబ్లీ ముట్టడానికి వెళుతున్న టేక్మాల్ మండల సపాయి కార్మికులను ముందస్తుగా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని సపాయి కార్మికులు అన్నారు. కనీస వేతనాన్ని పెంచాలని, ఈఎస్ఐ ,పిఎఫ్, వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని సపాయి కార్మికులు డిమాండ్ చేశారు. బొబ్బిలి సుధాకర్, చింత పెంట య్య, సదానందం, మొగులయ్య, అశోక్, సాయి లు, దుర్గేష్, దుర్గమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.P.No. 34 OF 2024

Between:
T. Swamy and others ...Petitioners
AND
Md. Khaiser & another ...Respondents

To,
R-1: Md. Khaiser, S/o. Md. Ghouse, Aged: 48 years, Occ: Driver, R/o. H.No. 7-65/A, Chegunta, Medak District, Telangana State.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against Respondent No. 2 & 3. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of 27-01-2025 for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)

Sd/- L.R.PRAKASH, C.D.ARUNA, H. SHARON, Advocates, H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad. Cell: 9866611022

కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి

- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి
- అక్రమ అరెస్టులకు ఖండన
- సిద్దిపేట జిల్లా సీఐటీయూ అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల అమలు జరిపి, ప్రతి నెల వేతనాలు ఇవ్వాలని సిద్దిపేట జిల్లా సీఐటీయూ అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నాకు అనుమతి ఇచ్చి అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్, రూ.50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతినెల జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు వెంకట చారి, గ్రామపంచాయతీ కార్మికులు నరసింహులు, శ్రీనివాస్ ,ఎల్లం, యాదగిరి, నాగరాజు, పోచయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని వినతి పత్రం



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ మద్దూరు బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, తహసీల్దార్ రహీంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని తెలిపారు. అధికారంలోకి రాకముందు చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డివిజన్ చేయడంలో మెతక వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. వెంటనే చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వంగా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, సుదర్శన్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు మంద సుమన్, మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌కు స్థల సేకరణ



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని మల్లం పల్లి గ్రామంలో 11/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యం లో మంగళవారం స్థల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో మల్లంపల్లికి సబ్ స్టేషన్ వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ కిష్టయ్య, ఏడీ ఉపేంద్ర, ఏఈ హరీష్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సంపత్, మాజీ సర్పంచ్ తిరుపతి, సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరే భవనానికి అనుమతులివ్వడం హర్షనీయం

- ఆరే సంఘ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు తిప్పారపు మల్లేశం



నవతెలంగాణ-బెజ్జంకి

హైదారాబాద్‌లోని ఉప్పల్ భగాయత్ యందు ఎకర స్థలంలో ఆరే కుల సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులివ్వడం హర్షనీయమని మంగళవారం మండల కేంద్రం అనుబంధ గ్రామం పాపయ్యపల్లికి చెందిన ఆరే సంఘ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు తిప్పారపు మల్లేశం ఆనందం వ్యక్తం చేశారు. ఆరే కుల సంఘ భవనానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కుల సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

నేడే జిల్లా స్థాయి బయో సైన్స్ ప్రతిభ పరీక్ష

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థుల్లో ఉండే సైన్సు పరిజ్ఞానాన్ని ప్రకృతి పట్ల ప్రేమను పర్యావరణ రక్షణకు ఉపయోగపడే జిల్లాస్థాయి జీవశాస్త్ర ప్రతిభ పరీక్ష బుదవారం టీటీసీ భవన్‌లో ఉదయం 11 గంటలకు జరగనుందని బయోసైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవశాస్త్ర ప్రతిభా పరీక్ష మొదటి దశలో పాఠశాల స్థాయిలో జరిగిందని, ఆ తరువాత మండల స్థాయిలో జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ప్రతిభా పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ ప్రతిభ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా తెలుగు, ఇంగ్లీష్ మీడియం మొత్తం విద్యార్థులు కలిసి 95 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ ప్రతిభ పరీక్షలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుల ఎన్నిక

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని రామ వరం గ్రామంలో మంగళవా రం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాంద్రా ల దాము ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బొమ్మ నవీన్, ఉపాధ్యక్షులుగా లింగాల ఉపేందర్, కార్యదర్శిగా పొన్న గణేష్, సంయుక్త కార్యదర్శిగా లింగాల సంతోష్, జనరల్ సెక్రెటరీ హరికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి పదవులు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు లింగాల శ్రీనివాస్, ఎండి బషఉర్, పంగ రాకేష్, రాజు, బొమ్మ అభిలాష్, పరశురాములు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఇస్తారిగళ్ల స్వామి



నవతెలంగాణ-దుబ్బాక

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) దుబ్బాక మండల నూతన అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన ఇస్తారిగళ్ల స్వామి ఎన్నికైనట్లు ఏమ్మార్పీ ఎస్ జిల్లా నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, ఇస్తారిగళ్ల ఎల్లం తెలిపారు. అధికార ప్రతినిధిగా దుబ్బాక బాబు, ఉపాధ్యక్షులుగా జనగామ నవీన్, బెల్లె రమేష్‌లతో కూడిన నూతన కమిటీని దుబ్బాకలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంఘంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురున్నారు.

సర్వ శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి



నవతెలంగాణ-కొండపాక

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ వెంటనే పరిష్కరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ధర్మ టీచర్స్ యూనియన్ అధ్యక్షుడు దేవయ్య, లింగంపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న సర్వ శిక్ష ఉద్యోగులకు మంగళవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. 8 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెబాట పట్టితే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయంగా చేయాల్సిన వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

28 నుంచి 31 వరకు ఏపీజీవీ బ్యాంక్ సేవలకు అంతరాయం

- బ్రాంచ్ మేనేజర్ జలంధర్



నవతెలంగాణ-తొగుట

ఈ నెల 28 నుంచి 31 వరకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలకు అంతరాయం ఏర్పడు తుందని బ్రాంచ్ మేనేజర్ జలంధర్ ఖాతాదా రులకు సూచించారు. మంగళవా రం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్నందున నాలుగు రోజులపాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగుతుందన్నారు. ఖాతాదారులందరు గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. తిరిగి నూతన ఏడాది 2025 జనవరి 1వ తేదీన బ్యాంకు సేవలు పున్న ప్రారంభం అవుతాయని చెప్పారు. ఏపీజీవీ బ్యాంకు నుంచి టీజీబీవీగా మారి సేవలు అందించ నుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ భరత్ కుమార్, సిబ్బంది, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్రా మహిళా సంఘాలకు ప్రభుత్వ చీరలు

-కాంగ్రెస్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

డాక్రా మహిళా సంఘాల సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం చీరలను పంపిని చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఆమె మాట్లాడారు. బతుకమ్మ చీరలకు బదులుగా స్వశక్తి సంఘాల్లోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చీరలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 610 మహిళా సంఘాలు ఉన్నాయని, ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలికి ప్రభుత్వం చీరలను అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు










నవతెలంగాణ-మద్దూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల సాధనకై ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న ఉమ్మడి మద్దూరు, దూల్మిట్ట, మండలాల జీపీ సిబ్బందిని, పోలీసుల అరెస్టు చేసి మద్దూరు, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొండూ రు రాజ్ కుమార్ మాట్లాడుతూ శాంతియుతంగా తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న జీపీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం చాలా బాధాకర మన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల మేని ఫెస్టోలో పెట్టిన విధంగా గ్రామపంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇవ్వాలని అర్హులైన వారికి సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాగీరితి వేణు, గుజ్జిక రాజు, ముక్క రాజు, రమేష్, అమ్ముల కిషన్, సుద్దాల రేణుక, సుందరగిరి లక్ష్మి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల అమలు జరిపి, ప్రతి నెల వేతనాలు ఇవ్వాలని అక్ర మంగా అరెస్టు చేసిన వెంటనే విడుదల చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలనాయకులు దశరథ, నాగేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నాకు అనుమతి ఇచ్చి అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపాలని గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్, రూ.50 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు ప్రత్యేక నిధులు కేటా యించి ప్రతినెల జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు వెంకట చారి గ్రామపంచాయతీ కార్మికులు నాగమణి, లావణ్య లక్ష్మి, భారతి నాగరాజు, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల అమలు జరిపి, ప్రతి నెల వేతనాలు ఇవ్వాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలనాయకులు లోకుల నర్సింలు మంగళవారం డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న ధర్నాలో పాల్గొనడానికి ఛలో హైదరాబాద్‌కు తరలి వెళ్లడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నాకు అనుమతి ఇచ్చి అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాల న్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, రూ.50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతినెల జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కార్మి కులు కనుకవ్వ, నాగరాజు, యాదగిరి, రాజు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మంగళవారం శాంతియుత ధర్నాకు రాష్ట్ర జేఏసీ పిలుపునివ్వడం జరిగింది. ధర్నాకు బయలుదేరుతున్న కార్మికులను ఎక్కడికక్కడ, ఇండ్లలోకి చొరబడి అక్రమ అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని, పిరికిపంద వేషా లని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు లు బర్మ కొమురయ్య, అమ్ముల బాలనర్సయ్యలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ప్రజా సంఘాలు, మేధావులు ఖండించాలని కోరారు. గ్రామపం చాయతీ కార్మికుల ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పనిచేస్తున్న కార్మికులందరినీ గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు అమలు చేసి ప్రభుత్వమే గ్రాండ్ విడుదల చేసి కార్మికుల అకౌంట్లో వేయాలని కోరారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా రూ.10 లక్షలు వెంటనే చెల్లించాలని, తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రజాసం ఘాలను ప్రజలను కలుపుకొని ప్రజా ఉద్యమాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నవతెలంగాణ-తొగుట

చలో హైదరాబాద్ గ్రామపంచాయతీ కార్మికుల దీక్షకు వెళుతున్న కార్మికులను అరెస్టు చేయడం సరికాదని మండల అధ్యక్షుడు మస్కూర్ శంకర్ అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాను విజయవంతం చేసేందుకు వెళుతున్న కార్మికులను అరెస్టు చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికు లకు ప్రతినెలకు రావలసిన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల సాధన కోసం చలో ఇంద్ర పార్క్ ధర్నాను అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించి ప్రతి నెల వేతనాలు ఒకటవ తేదీ న అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తం గా నిరవధిక ధర్నాలు, నిరసనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎండి షాదుల్, మల్లయ్య, నారాయణ, స్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు జరిపి, ప్రతి నెల వేతనాలు ఇవ్వాలని అక్రమంగా అరెస్టు చేసిన కార్మికులను వెంటనే విడుదల చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండలనాయకులు నర్సింలు, బాబులు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ ధర్నాకు వెళు న్న కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ధర్నాకు అను మతి ఇచ్చి అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపాలని, గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, రూ.50 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతినెల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు నాగరాజు, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులంతా సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో అక్కన్నపేట గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయం లేవగానే గ్రామం మొత్తం శుద్ధి చేసి, చెత్తను తరలించే గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. కష్టానికి తగ్గ ఫలితం లేదని, చాలీచాలని జీతాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. అంతేకా కుండా ప్రమాద బీమా సౌకర్యం కూడా కార్మికులకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 51 జీవో రద్దు చేయాలన్నారు. పర్మినెంట్ అయ్యే విధంగా చొరవ చూపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో పాక సురేష్, పిట్టల కిరణ్, బత్తుల శ్రీను, గద్దల కనకయ్య, మెడబోయిన వినోద్, బొద్దుల సతీష్, రాజు, రాజయ్య, వెంకటయ్య, ప్రవీణ్, తిరుపతి, చంద్రయ్య, రాజు, తదితరులు, ఉన్నారు.

తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వెంటనే ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్-ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అక్బర్ పేట-భూంపల్లి మండలం చిట్టాపూర్, పోతారెడ్డి పేట గ్రామాల్లో తొలగించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను వెంటనే ఏర్పాటు చేయాలని అందుకు తగిన నష్టపరిహారం ఇప్పించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం దుబ్బాకలోని సీఐ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ హరిసింగ్‌కు దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తయ్యేలోపే పునర్నిర్మిస్తామని చెప్పిన నేషనల్ హైవే అథారిటీ డీఈ రాయపాటి మోహన్ రోడ్డు నిర్మాణం పూర్తయి 15 నెల్లవుతున్నా స్పందించడం లేదన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి, వర్ధంతి, ఇతర పండుగలను జర్పుకోనేందుకు తమకు ఆయన విగ్రహం లేకుండా చేశారని, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నూతన అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు రామస్వామి, కాల్వ లింగం, సీహెచ్.జీవన్, ర్యాకం దాసు, కమటం రవీందర్, కమటం స్వామి, ర్యాకం శ్రీనివాస్, కమటం కనకయ్య పలువురున్నారు.

రజక రిజర్వేషన్ సమితి 3వ మహాసభను విజయవంతం చేయాలి

- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్



నవతెలంగాణ-సిద్దిపేట

ఈనెల 29న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహసభను విజయవంతం చేయాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ అన్నారు. మహాసభ పోస్టర్‌ను జిల్లా రజక నాయకులతో కలిసి సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భావన నిర్మాణా రంగాల కార్మిక శాఖ అధ్యక్షులు దరిపల్లి చంద్రంను 3వ మహాసభకు రావాలని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభను జిల్లా రజక విద్యావేత్తలు, మేదావులు, నాయకులు, మహిళలు, తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రజకులకు చట్టసభల్లో ప్రత్యేక స్థానం, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవకాశాలు కల్పించాలని మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, పోతరాజు రమేష్, స్వామి, వేణు, సురేష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులపై తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చాంది కుమారి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడమైందని వార్షిక పరీక్షలు దగ్గరలో ఉన్నందున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ అవసరమని కావున 90 రోజుల ప్రణాళిక బద్దంగా చదవాలని అన్నారు.ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రత్యేక తరగతులు స్టడీ అవర్స్ వీకర్ విద్యార్థులకు స్పెషల్ క్లాసెస్ ఎంసెట్ క్లాసెస్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కేర్ టేకర్ సిస్టం ద్వారా ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడిని కేర్ టేకర్‌గా నియమించి వారి యొక్క భాగోగులన్నీ చూసుకోవడం జరుగుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇంట ర్మీడియట్ లో జాగ్రత్తగా చదివి పాసైన విద్యార్థులు డిగ్రీలో ఉన్నత చదువులు చదివి మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రత్యేకంగా వార్షిక పరీక్షలు 2025 మార్చి 5 నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. ఈ రెండు నెలలు విద్యార్థులను తల్లిదండ్రులు దగ్గరుండి చదివించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు వైస్ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక, బృంధం తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చవద్దు



నవతెలంగాణ-మర్కుక్

వరి కొయ్యలను కాలిస్తే భూమికి , పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి రజనీకాంత్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాలిస్తే కలిగే ముప్పు వలన పరిణామాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులు తెలుసుకోవాలన్నారు. వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తుండడంతో గడ్డి వినియోగం తగ్గిపోతుంది. పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తుండగా మిగతావారు అలాగే పొలంలో వదిలేస్తున్నారన్నారు. పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో పాటు గడ్డిని కాల్చడం తగదన్నారు. ఈ చర్యతో భూమిలోని అవశేషాలు, ఖనిజలవణాలు నశిస్తాయని, భూసారానికి ముప్పు పొంచి ఉందన్నారు. నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాలు శాతం, దిగుబడి తగ్గిపోతుందని, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయని తెలిపారు. పంటలకు అవసరమైన పోష కాలు దెబ్బతింటాయని మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి ప్రకృతి సమతుల్యత దెబ్బతిని దిగుబడులు తగ్గిపోతా యన్నారు. వరి కొయ్యలు నేల లో కలియ దున్నటం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగిపోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందన్నారు.

సదన్ మహరాజ్ ఆమరణ నిరాహార దీక్ష



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రం లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, డెమోక్రటిక్ ఫార్వర్డ్ క్యాస్ట్, రిలీజియస్ మైనారిటీస్‌ల అభ్యున్నతి కోసం విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ప్రజలకు అందించాలని, అందుకే ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ తెలిపారు. మంగళవారం ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఆమరణ నిరాహార దీక్షను సామాజిక విశ్లేషకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్తయ్య, కేవీపీ జిల్లా నాయకులు బిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల శ్రమతో వారు కట్టే పన్నులతో ఈ ప్రభుత్వాలు నడుస్తున్నాయని, ఆ ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, ఆత్యాధునికమైన వసతులతో మంచి వైద్యం, పనికి తగ్గిన వేతనంతో ఉపాధి, నివసించడానికి నాలుగు గదుల ఇల్లు, చేసుకోవడానికి అర్హులైన వారికి సాగునీటితో కూడిన ఎకరం భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు బిట్ల జ్యోతి, జిల్లా నాయకులు వేముల వెంకట ప్రసన్న, డిబి రాజు, ర్యగట్ల చందు, చంచల ఎల్లయ్య, వొద్దిరాల సతీష్, కట్ల అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్ జేఏసీ చైర్మెన్‌గా నర్సయ్య పంతులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మెన్‌గా మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వకులా భరణం నర్సయ్య పంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో ముస్త్యాల బాలనర్సయ్య అధ్యక్షతన మంగళవారం బీఆర్ఎస్, సీపీఐ(ఎం), టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్‌గా నర్సయ్య పంతులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల డివిజన్ సాధన కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. చేర్యాల అంటే రెండు లక్షల జనాభా కలిగిన ప్రాంతం అని, ప్రభుత్వం గుర్తించడానికి అర్హత గల ప్రాంతం అని వెంటనే రెవెన్యూ డివిజన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 8 ఏండ్లుగా చేర్యాల ప్రాంత ప్రజలు జేఏసీ గా ఏర్పడి అంచలంచలుగా అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉన్న రాజకీయ నేతలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీని నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్య దర్శి ఆముదాల మల్లారెడ్డి, చేర్యాల మాజీ ఎంపీపీ లు మేడిశెట్టి శ్రీధర్, కర్ణాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుంకరి మల్లేశం, వైస్ చైర్మెన్ పుర్మ వెంకట్ రెడ్డి, కొమురవెల్లి మండల దేవస్థాన చైర్మెన్ మ్యాక సంతోష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణ రెడ్డి,బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వర్ రావు, పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈగా బ్రహ్మం

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఈఈగా ముటకోడూరు బ్రహ్మం పదవి బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మండలం కలుపుకొని సబ్ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. గతంలో నంగునూరు మండలంలో ఏఈగా పంచాయతీరాజ్ ఏఈగా పదవులు చేపట్టి అధికారుల, ప్రజా ప్రతినిధుల మన్నలను పొందారు. మంచిగా పని చేయడం వల్ల గుర్తింపు పొంది అవార్డులు సైతం తీసుకున్నారు. ఈ మూడు మండలాల్లో ఈ సబ్ డివిజన్‌కు డిప్యూటీగా బ్రహ్మం ఎంపిక కావడం పట్ల మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టెన్నిస్, వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా షేక్ హైదర్ పటేల్

నవతెలంగాణ-గజ్వేల్: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ షేక్ హైదర్ పటేల్ టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అభినందనలు తెలుపుతు న్నామని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన సన్మానిస్తూ మాట్లాడుతూ అసోసియేస్ ఉపాధ్యక్షులుగా ఎంపిక కోవడం గర్వకారణం అన్నారు. అంతే కాకుండా క్రీడారంగంలో భవిష్యత్తులో హైదర్ పటేల్ మరిన్ని ఉన్నత పదవులు అనుభవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ ఎన్సి రాజమౌళి, బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖజ విరాసత్,ఉన్నారు.

ప్రొవిజనల్ సర్టిఫికెట్ పోయినది

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మసిరెడ్డితండా గ్రామానికి చెందిన భూక్య మంజుల తండ్రి నాగ్య నాయక్ లకు సంబంధించిన ప్రొవిజనల్ సర్టిఫికెట్ రెండు నెలల క్రితం హుస్నాబాద్ లో ఆన్ లైన్ సెంటర్ కి వెళ్లి బైకుపై వస్తుండగా మార్గమధ్యంలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్ కు సమాచారాన్ని ఇవ్వగలరు.

సెల్ నెంబర్: 9705411482

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SIDDIPET
GW.OP.NO. 18 OF 2024

Between:
Annamaina @ Anneboina Kanakaiah ....Petitioner

In the matter of monors
1. Annamonia @ Anneboina Vaishnavi,
2. Annamonia @ Anneboina Renuka,
3. Annamonia @ Anneboina Vidya,
AND
To Whomsoever in may concern ....Respondent

NOTICE

To,
To Whomsoever it may concern

Please take notice that, above named petitioner filed the above case to sell the minors property, i.e. petition schedule property is Land bearing Sy. No. 324/A/3A, an extent, an extent of Acre 0-17: Sy. No. 324/A/3B, an extent of Acre 0-17 and Sy. No. 324/A/3c, an extent of Acre 0-18. situated at Musthyala Village of Cherial Mandal, Siddipet District and the case is posted to 07-01-2025 for objections if any.

If any person is having any objections in the above case, they can appear before the above said court on 07-01-2025, at 10.30 A.M either in person or through an advocate and made claim or else, the matter would be decided as per law.

// BY THE ORDER OF THE COURT //
Y. Rajeshwar Reddy
Advocate
Siddipet
Cell:9440479050

నేడు ఛలో రాజభవన్ విజయవంతం చేద్దాం

-కాంగ్రెస్ సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర టీపీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం జరగబోయే ఛలో రాజభవన్ కార్యక్రమం విజయవంతం చేద్దామని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అమెరికాలో గౌతమ్ అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి అంశాలలో ఆయనపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయని, మోడీ అదానీ భాయి భాయి అని బీజేపీ కేంద్ర ప్రభుత్వం అదానీతో ములకత్ అయి దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నారన్నారు. అలాగే మణిపూర్‌లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై మోడీ ఇప్పటి వరకు అక్కడకు వెల్లకపోవడంలాంటి అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రేపు చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాస అంజన్న, సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్, కౌన్సిలర్ ఎల్లం యాదవ్, అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, రూరల్ మండలం నాయకులు రాములు, నాయకులు పాల్గొన్నారు

మల్లన్న కల్యాణోత్సవానికి రావాలని సీఎంకు ఆహ్వానం

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ వర్గాలు కళ్యాణ ఆహ్వాన పత్రికను అందించారు. మల్లికార్జునస్వామి వారికి ఈనెల 29 నిర్వహించే కల్యాణ మహోత్సవానికి రావాలని ఆలయ అర్చకులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎంకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆలయ నిర్వాహకులు మల్లన్న కల్యాణోత్సవానికి ఆహ్వానించారు.

కళశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-గజ్వేల్



ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వం నమోదు చేశారు. అనంతరం గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఉన్న కళాశాలలో సభ్యత నమోదు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్య రంగానికి రాబోయే పెండింగ్ బకాయిలను, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయడం లేదు కానీ విగ్రహాలు మారుస్తున్నారు. కానీ విద్యార్థుల భవిష్యత్తు మార్చడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్లు విడుదల చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ నాయకులు డి.రాజశేఖర్, అనిల్, సాగర్, స్వామి, అఖిల, లక్ష్మి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యం

-మన్‌కి బాత్ నియోజకవర్గం కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్

నవతెలంగాణ-దౌల్తాబాద్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మన్‌కీ బాత్ దుబ్బాక నియోజకవర్గం కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని సూరంపల్లి గ్రామంలో బీజేపీ గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షులు తైల కుమార్, కార్యదర్శి తోడంగి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలూరి నర్సింలు, చిందం నర్సింలు,మాజీ ఉప సర్పంచ్ బొల్లం స్వామి, తోడంగి వెంకటేష్, కేసల్ల యాదయ్య, వరిగంటి అశోక్, భీమయ్యగారి రవీందర్, మల్లేష్ , తోడంగి స్వామి, తైల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-నంగునూరు

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం మండల కేంద్రమైన నంగునూరులో చేపట్టారు. ఇందిరమ్మ కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో సర్వే కొనసాగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి. చంద్రకళ, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు తుపాకుల లావణ్య, సాదుల పవన్, దాసరి కిషన్, గ్రామపంచాయతీ కారోబార్ అశోక్, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధికి కృషి చేస్తా

-పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల తిరుపతి

నవతెలంగాణ-దుబ్బాక



పద్మశాలీల హక్కులు, ఉపాధి కల్పన, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రధాన గాజుల తిరుపతి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం' నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కేంద్రానికి చెందిన గాజుల తిరుపతి 'రాష్ట్ర ప్రధాన కార్యదర్శి' గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులు అధైర్య పడవద్దు



-సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

రైతులు అధైర్య పడవద్దని చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని సొసైటీ చైర్మెన్ కన్న య్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బండారుపల్లి గ్రామ పరిధిలో ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఎపి ఎం శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సొసైటీ 5, ఐకేపీ ఆధ్వర్యంలో 12 ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు దాదాపు పది కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు. కొన్ని గ్రామాల్లో వరి ధాన్యం హార్వెస్టింగ్ చేయలేదని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వరలో కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తామన్నారు. ద్వారా దాదాపుగా 2433 మంది రైతుల నుంచి 96666 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించినట్లు చెప్పారు. ధాన్యం తరలించిన రైతుల ఖాతాల్లో రూ. 22, 42, 65, 120 నగదును జమ చేసినట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోలను జరిపిన సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బీజేపీ 38వ బూత్ అధ్యక్షునిగా వంశీకృష్ణ ఎన్నిక

నవతెలంగాణ-దుబ్బాక



బీజేపీ 38వ బూత్ అధ్యక్షునిగా బెజ్జంకి వంశీ కృష్ణను ఎన్నుకున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ తెలిపారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు నూతన బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. బీజేపీ నాయకులు సుంకోజు ప్రవీణ్ కుమార్,కిష్టంగారి రమేష్ రెడ్డి,మల్లుగారి రమణారెడ్డి,బెజ్జంకి సప్తగిరి,అఖిల్ రెడ్డి, బెజ్జంకి రాజు, పలువురు బూత్ సభ్యులు ఉన్నారు.

నంగునూరులో వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నంగునూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలను మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు యం.డి ఇమ్రాన్ ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో యం.డి ఇమ్రాన్ మాట్లాడుతూ వై.యస్ షర్మిల భవిష్యత్తులో ఉన్నతమైన పదవుల్లో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బడె అశోక్, బడుగు సదానందం, పి. శివకుమార్, బొజ్జ గోపి, జి. శ్రీధర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితా

నవతెలంగాణ-నంగునూరు



మండల పరిషత్ కార్యా లయంలో మంగళవారం పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితాను ప్రదర్శిం చారు. నంగునూరు మండలంలో 25 గ్రాములు, 220 వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్, దేవులపల్లి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాముడు జన్మించిన నక్షత్ర వ్రతం

నవతెలంగాణ-గజ్వేల్

ధనుర్మాసంలో వచ్చే పునర్వసు నక్షత్రం రాముడు జన్మించిన నక్షత్రం పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ నామం అమోఘమైనది అన్నారు.శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. అటువంటి రామ నామాన్ని ప్రతి ఒక్కరు ప్రతిరోజు స్మరించి లిఖించాలని కోరారు.

క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-సిద్ధిపేట

క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలు, రాష్టస్థాయి పోటీలకు సెలెక్షన్స్ ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు 17,18, 19 తేదీల్లో 18 క్రీడాంశాలలో జరగనున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి క్రీడాజ్యోతి వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీయడానికి సిఎం కప్ క్రీడాలను నిరహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను పక్కనపెట్టి క్రీడాస్ఫూర్తితో పాల్గొనాల న్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, ఆటలలో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, పాల్గొనడం ముఖ్యమని, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్యా మాట్లాడుతూ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలతో పాటు తదితర క్రీడాల సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్తాయి క్రీడాలలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్తాయి క్రీడా పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ క్రీడాఅసోసియేషన్ల ప్రెసిడెంట్స్, సెక్రటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు బేడీలు వేసి తీసుకొనిపోవడం సిగ్గుచేటు

నవతెలంగాణ-సిద్ధిపేట



జైల్‌లో రైతుకు గుండె పోటు వస్తే బేడీలు వేసి తీసుకపోవడం సిగ్గుచేటని మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, మాజీ సుడా చైర్మెన్ రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల సాయిరాంలు విమర్శించారు. లగచర్ల రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సిద్ధిపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి రైతు సంఘం నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రం అందజేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైల్‌లో హీర్యా నాయక్ అనే రైతుకు గుండె పోటు వస్తే అతనికి బేడీలు వేసి పోలీసులు తీసుకెళ్లడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైస్ చైర్మెన్ కనకరాజు, కౌన్సిలర్స్, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, కో ఆపరేట్ చైర్మెన్‌లు, రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్‌లు, ఇతర సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన, విద్యార్థి నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న అధికారులు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వంగపల్లి గ్రామంలోని ఎల్లమ్మ కుంటలో నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా ఓ కాంట్రాక్టర్ హిటాచితో టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి తరలిస్తుండడంతో ఇరిగేషన్ రెవెన్యూ పోలీస్ అధికారులు కుంట వద్దకు వెళ్లి మట్టి తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ సతీష్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి పొందకుండా ఎల్లమ్మ కుంటలో నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం ఎల్లమ్మ కుంట వద్దకు వెళ్లి మట్టి తీయవద్దని ప్రభుత్వ నుంచి పర్మిషన్ తీసుకున్నాకే కుంటాల నుంచి మట్టి తరలించాలని చెప్పినట్లు తెలిపారు. కాంట్రాక్టర్కు చెప్పిన కూడా పట్టించుకో కుండా మట్టి తరలిస్తుం డడంతో అడ్డుకున్నట్లు తెలిపారు. దీంతో కాంట్రాక్టర్ ఇరిగేషన్ ఈఈ నుంచి పర్మిషన్ తీసుకుంటానని చెప్పడంతో వాహనాలను వదిలినట్లు తెలిపారు. పర్మిషన్ వచ్చేంత వరకు కుంటలో నుంచి మట్టి తీయవద్దని చెప్పినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేబర్తి వంగపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్, మాట్లాడుతూ ఎల్లమ్మ కుంటలో నుంచి రోడ్డు కాంట్రాక్టర్ తనకు ఇష్టం వచ్చినట్లుగా నాలుగు రోజుల నుంచి మట్టి తరలిస్తున్నాడని అతనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామస్తులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సు టాటాఏస్ ఢీ

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

అతివేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు టాటాఏస్ ఢీ కొన్నాయి. ఈ సంఘటన గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ శివారులోని గజ్వేల్ ఔటర్ రింగు రోడ్డు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రజ్ఞాపూర్ వద్దకు రాగానే ప్రమాదానికి గురై అదే సమయంలో జగదేవపూర్ మండలం మునిగడప గ్రామం నుంచి మేకలతో కూడిన అశోక్ లేలాండ్ వాహనం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి వెళ్తున్నది. ఈ క్రమంలో రిమ్మనగూడ వద్ద గల గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డుపై బస్సును ఢీ కొట్టడంతో అశోక్ లేలాండ్ వాహనంలో ఉన్న ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. గాయాలైన వారిలో ఆసిప్, సుధీర్, నవీన్, సాజిత్, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారంతా మునిగడప గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో అశోక్ లేలాండ్ వాహనం అదుపుతప్పి గుంతలో కూరుకుపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రాణాపాయం నుంచి బయట పడ్డారని ప్రయాణికులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నకార కృషితోనే పింఛనుదారులు ఆనందంగా ఉన్నారు

నవతెలంగాణ-సిద్ధిపేట



డీయస్ నకార కృషి వల్లనే పింఛనుదారులు ఆనందంగా ఉన్నారని ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్డ్ సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో అఖిల భారత పింఛనుదారుల దినోత్సవము ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశానికి జి.మహంకాళి అధ్యక్షత వహించారు. పెన్షన్‌ల సాధనకు కృషి చేసిన మహనీయుడు డి.యస్.నకారా చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధ పెన్షనర్లకు సంఘం చేస్తున్న సేవలను, సంఘం జిల్లా శాఖ, మండల యూనిట్లు చేస్తున్న కృషిని, సామాజిక కార్యక్రమాలను, తమ డిమాండ్లను సవివరంగా వివరించారు. అతిథిగా హాజరైన ఎస్బీఐ మోహిన్ పురా బ్రాంచి చీఫ్ మేనేజర్ శాస్త్రి మాట్లాడుతూ పెన్షనర్లకు ఎల్లవేళలా అన్ని విధాల బ్యాంకు సేవలందిస్తామన్నారు. డి.టి.వో చంద్రునాయక్, ఎస్‌టీవో నర్సింలు మాట్లాడుతూ తమ ట్రెజరీ శాఖ పక్షాన అన్ని విధాల సహాయ సహకారాలందిస్తామన్నారు. తదుపరి విశేష సేవలందించిన పన్నెండు మంది సీనియర్ పెన్షనర్లను శాలువా, మెమొంటోలతో సంఘం పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్ .రాజిరెడ్డి, జి.మహంకాళి, ఏ.రాములు, ఎ.భూంరెడ్డి, వి.గాల్ రెడ్డి, జె.సత్యం తదితరులు పాల్గొన్నారు.

రైతులను అరెస్టు చేసిన సీఎం క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-మద్దూరు



సీఎం సొంత జిల్లా లగచర్లలో భూములు ఇవ్వని రైతులను అక్రమంగా అరెస్టు చేసి రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆదేశాల మేరకు లగచర్ల రైతులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మద్దూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం తన సొంత జిల్లాలోనే రైతులను అరెస్టు చేసి తీవ్రవాదుల వలె బేడీలు వేసి తీసుకు వెళ్లడం దుర్మార్గామన్నారు. అరెస్ట్ చేసిన రైతులకు సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, సుదర్శన్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు మంద సుమన్, మాజీ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, సిద్ధిక్, నాగయ్య, సాయిలు, ఫయాజ్, పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-రాయపోల్



ఇద్దరు ఆడపిల్లలు, వారిని చదివించి పెద్ద చేసి పెళ్లి చేసి అత్తారింటికి పంపించాల్సిన కన్న తండ్రి తనువు చాలించడం తెలిసి తెలియని వయసులోనే ఇద్దరు ఆడపిల్లలు తండ్రిలేని అభాగ్యుల అవడం విషాదాకరం. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బ్యాగరి రమేష్ గత కొద్ది రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. రమేష్‌కు భార్య కళ్యాణి, కూతుర్లు ప్రణతి (8), ఐశ్వర్య (4) ఉన్నారు. వీరిది కడుపేదరిక కుటుంబం. రెక్కాడితే డొక్కాడని దీనస్థితిలో రమేష్ హమాలీ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కాలేయం వ్యాధితో బాధపడుతుండగా డబ్బులు ఉన్నప్పుడే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నాడు. అది కాస్త తీవ్రంగామారి ఆదివారం రాత్రి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రమేష్ తండ్రి సత్తయ్య నాలుగేళ్ల క్రితం, సోదరుడు శ్రీహరి పది నెలల క్రితం మృతి చెందడంతో ఆ కుటుంబంలో పురుషులే లేకుండా పెద్ద దిక్కును కోల్పోయారు. అంత్యక్రియలకు డబ్బులు లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకొని అంతక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల కోసం ట్రాక్టర్ షోరూమ్ ఉద్యోగులు రూ.34,500, బీజేపీ మండల పార్టీ రూ.6 వేలు, మాల రాజలింగం రూ.5 వేలు, హమాలీ యూనియన్ రూ.5,500 ఆర్థిక సాయం అందజేశారు. మానవతా వాదులు ఎవరైనా ఉంటే రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏడాదిగా ఆర్థిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యమే..!

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ విజేందర్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శి యస్ నరేందర్



నవతెలంగాణ-సిద్ధిపేట

కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన టీచర్లకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ఆర్థిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యమే వహిస్తున్నారని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యస్ నరేందర్ లు అన్నారు. మంగళవారం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కలెక్టర్ కార్యాలయ ఏవో అబ్దుల్ రెహమాన్‌కు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. జీ.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలని, పెండింగులో ఉన్న డీఏ లను విడుదల చేయాలని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్‌సీ అమలు చేస్తామన్న, సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బదిలీలు, పదోన్నతులు, నూతన ఉపాధ్యాయుల, పారిశుధ్య కార్మికుల నియామకం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించినందుకు సంతోషమన్నారు. కానీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అన్నింటిని అమలు చేయాలని, విద్యారంగంపై ప్రత్యేక దృష్టిని సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-అక్కన్నపేట



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తోందని, భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను లాక్కొని వారిని రోడ్డుపై పడేసే కుట్ర కాంగ్రెస్ సర్కార్ చేస్తుందన్నారు. స్వయంగా సీఎం నియోజకవర్గం కొడంగల్ లగచర్లలో పేద రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడారని మాయమాటలు చెబుతూ రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైల్లో పెట్టి రైతన్నల చేతులకు బేడీలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టే సత్తా యువకుల్లోనే..

నవతెలంగాణ-మిరుదొడ్డి



మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మానవ బంధాలు, విలువలను పూర్తిగా విస్మరించడం జరుగుతుందని, ప్రపంచాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టే సత్తా యువకుల్లోనే ఉందని యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి, ఎస్సై పరశురాం అన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టు కే రన్ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువతతో పాటు ఎస్సై పరశురాం 2కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, డ్రగ్స్ మహమ్మారికి బానిసై యువత జీవితాలు చిత్తు కావడం జరుగుతుందన్నారు. పట్టణాలకే పరిమితమైన డ్రగ్ కల్చర్ నేడు పల్లెల్లోకి చేరడం బాధాకరమన్నారు. దేశ రక్షణ కోసం యువత ముందు ఉండాలి తప్ప, దేశానికే కీడు చేసే డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. అనంతరం 2 కే రన్ లో పాల్గొని ముందుగా రన్ పూర్తి చేసిన యువతకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బాలరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు హైమద్, నాయకులు దిలీప్ రెడ్డి, మల్లేశం, భూపాల్ రెడ్డి, సిద్దిపేట రన్నర్ అసోసియేషన్ సభ్యులు రాజు, జీవన్ రెడ్డి ,పలువురు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం కడవేర్గు ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన జల్లి రమేష్ తనయుడు సంయుక్త్ పుట్టినరోజు పురస్కరించుకొని మంగళవారం రూ.1లక్షా 20వేల విలువగల క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు కాసం ఉమారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అదనపు సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని, అందుకు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మద్దూరు పుష్ప కడవేర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు జల్లి రమేష్ కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పట్టు రైతుల రాష్ట్ర సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నంగునూరు



రాష్ట్రంలోని పట్టు రైతుల సమ్మేళనం డిసెంబర్ 22న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలంగాణ పట్టు రైతుల సంఘం రాష్ట్ర బాధ్యులు మూడ్ శోభన్ అన్నారు. మంగళవారం చిన్న కోడూరు మండలంలోని చందలాపూర్ గ్రామంలో పట్టు రైతులను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టు రైతుల రాష్ట్ర సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మల్బరీ పంటల సాగు ప్రోత్సాహం కరువైందని, ఉద్యానవన శాఖలో విలీనంతో సెరికల్చర్ నిరాదరణకు గురైందని అన్నారు. సెరికల్చర్‌లో రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తరణ అధికారుల కొరత. రైతులకు కిలోకు రూ.75 ఇన్సెంటివ్ ఇవ్వడం లేదన్నారు. పట్టు పురుగుల షెడ్ల నిర్మాణానికి ఇవ్వాల్సిన రాష్ట్రం వాటా అందడం లేదన్నారు. సదస్సులో ముఖ్య అతిథిగా ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దండ రాజిరెడ్డి, సెరికల్చర్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ లత లు హాజరై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోల ఐలయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి, పట్టు రైతులు నర్సింహులు, కే ఐలయ్య, నాగేందర్ రావ్, పి. శ్రీనివాస్ గౌడ్, టి మల్లయ్య కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు

నవతెలంగాణ-మిరుదొడ్డి



ప్రజా నౌక గద్దర్ అపాయింట్మెంట్ ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వంకు ఆయన గురించి మాట్లాడే హక్కు లేదని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట స్వామి గౌడ్ అన్నారు. మంగళవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ అపాయింట్మెంట్ కోసం అప్పుడున్న ప్రజాభవన్ దగ్గర గంటల తరబడి ఎండలు నిరీక్షణ చేసి వెనుతిరిగితే మీరు మంత్రిగా ఉండి గద్దర్ అపాయింట్మెంట్ ఇప్పించలేని హరీశ్‌రావు అని అన్నారు. తెలంగాణకు ప్రజలకు సమాధానం చెప్పాలి డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ కోసం కష్టపడ్డ కవులును, కళాకారులను గుర్తిస్తుందని తెలిపారు. మీరు అధికారంలో ఉండగా విద్య వ్యవస్థను గాని, సర్పంచ్ పెండింగ్ బిల్లుల విషయం గాని, తెలంగాణ యుద్ధనౌక గద్దర్‌ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, ఎమ్మా ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-చేర్యాల



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల్లో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు బ్లాంకెట్స్, గరం కోట్లు, చలికాలంలో వేడి నీళ్ల అందించాలని డిమాండ్ చేశారు.ప్రతి రోజు కొన్ని జిల్లాలలో ఫుడ్ పాయిజన్ అవుతున్నాయని దానిపైన హాస్టల్ లోకి విద్యార్థి నాయకులను అనుమతి ఇవ్వడకపోవడం వల్ల విద్యార్థుల సమస్యల పైన మాట్లాడేవారు ఎవరని ప్రశ్నించారు. హాస్టల్ లో కి అనుమతి చెయ్యాలని, ప్రభుత్వం నాణ్యమైన భోజనం పెడితే ఎందుకు హాస్టల్స్ లోకి వెళ్లకుండా అడ్డుకుంటుందని ప్రశ్నించారు. వెంటనే దీనిపై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నరేష్, సంజు, అఖిల్, భరత్, దినేష్, రాజు పాల్గొన్నారు.